రాష్ట్రంలో పట్టాభి జన్మదినోత్సవ సభలు —3-వ పేజీ

విశాఖపట్నంలో ప్రకాశంగారి ప్రబోధం —4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

మద్రాసు ఓటరులకు నెహ్రూ సందేశం —2-వ పేజీ

రష్యాతో అమెరికా యుద్ధానికిదిగునా? —1-వ పేజీ

316609

The Andhra Patrika, Madras. Regd. No. 1118. Vol 32 FRIDAY. 30th November, 1945. No. 201. వెల ఒకఅణా. Founder : K. Nageswara Rao.

"స్వతంత్ర భారతదేశ స్థాపనే ఆజాద్ హింద్ ఫౌజు లక్ష్యం"

ఇండోనీషియా రిపబ్లిక్ ప్రభుత్వం సుస్థాపిత మైనట్లు పనిచేస్తోంది

పశ్చిమజావాలో బ్రిటిష్‌వారి షరతులకు ఇండోనీషియన్లు అనంగీకారం

బోర్నియోకు భారతసేనలను పంపే ప్రయత్నం

బటేవియా, నవంబరు 28 కొత్తగా ఏర్పడిన ఇండోనీషియా జాతీయసంఘం ఇవ్వాళ సమావేశమైంది.

ఇండోనీషియా రిపబ్లిక్ ప్రభుత్వం అప్పుడే సుస్థాపితప్రభుత్వంవలె వ్యవహరించడం ప్రారంభించింది. అక్కడకూడ నిరంకుశత్వ ఛాయలుకూడా కనిపిస్తున్నాయి.

పత్రికా విలేఖరులు మంత్రుల ఇళ్లకు టెలిఫోన్ చేయరాదనీ, అధ్యక్షుడు సోకర్నోను గానీ, ఉపాధ్యక్షుడు హట్టాను గానీ, మంత్రివర్గసభ్యులనుగానీ కలుసుకోదలిచేటట్లయితే సమాచార శాఖద్వారా ముందుగానే ఏర్పాట్లుచేసుకోవాలనీ ఇవ్వాళ సూచించబడింది.

ఎవరినైనా కలుసుకునేందుకు ఏర్పాటుచేసుకోవాలంటే పత్రికా విలేఖరులు ఈ శాఖకు చెందిన ముస్గరు కార్యదర్శుల వద్దకు పోవలసి ఉంటుంది.

ఇండోనీషియాలో మిత్రసర్వసేనాని లెఫ్టినెంటు జనరల్ సర్ ఫిలిప్ క్రిస్టిసన్ నిన్నను సుమిత్రాలోని పడాంగ్, మడాంగ్ నగరాలకు వెళ్లి స్థానిక నాయకులతో సంప్రతింపులు జరిపాడు.

బ్రిటిషువారి షరతులకు ఇండోనీషియన్లు అనంగీకారం

పశ్చిమ జావాలోని ఇండోనీషియన్ గవర్నరు తెల్లజెండా చేపట్టుకొని స్వయంగా బాండుంగ్‌లోని బ్రిటిషు కార్యాలయానికి వెళ్లి పోరాటం అవసరిందని అర్థించాడట. బ్రిటిషువారు కొన్ని షరతులు సూచించారట. వాటిని అంగీకరించడంగానీ, వేరే సూచనలు చేయడం గానీ అతడు చేయలేకపోయాడట.

గురువారంనాటి మధ్యాహ్నంలోగా ఇండోనీషియన్లు తూర్పునుంచి పడమరకు ఉన్న శాఖకు ఉత్తరంగాఉన్న నివేశన ప్రదేశాన్ని ఖాళీచేయాలనీ, ఆ గడువు తర్వాత అక్కడ ఇండోనీషియన్లు కనపడితే వారు కాల్చివేయడానికి అగ్గులనీ బ్రిటిషువారి షరతులు. అంతేకాదు. ఇండోనీషియా పౌరులు బ్రిటిషువారున్న ప్రదేశాలకూ, జపాన్‌వారున్న జాగాలకూ 200 మీటర్ల మీరంలో ఉండరాదనీ, ఆ హద్దులుదాటి దాపులకు రారాదనీ, గోడ్డలు ఆయుధాలున్నచోట్ల ఇండోనీషియా పౌరులలో మగవారెవ్వరు కనిపించినా కాల్చివేయడ మరుననీకూడా వారు షరతులుపెట్టారు.

జమూహీ బాండుంగ్ రస్తావీద ఇండోనీషియన్ల కారొకటి పోకుండగా బ్రిటిషుసేనలు పట్టుకున్నాయి ఆ కారుపైన రెడ్‌క్రాస్ జెండా ఎగురుతున్నదట. కారులో ఆయుధాలూ, మిత్రస్థావరాలపై దాడిచేయడానికి వేసుకున్న ప్లానూ ఉన్నాయట. అంబరావామీద పెద్దఎత్తున దాడిజరపడానికి ఇండోనీషియన్లు ప్లాను వేసుకున్నారట.

బోర్నియోకు భారతసేనలు

బండోనీషియాలో ఇప్పటికున్న మిత్రసైనికులలో అధికభాగం భారతీయులే. బోర్నియోలో ఉన్న ఆస్ట్రేలియా పైనికులతానే పీలిని అక్కడికికూడా పంపడానికి ప్రయత్నం జరుగుతున్నది. బోర్నియోలోని డచ్చివారు ఆస్ట్రేలియన్లు ఇండోనీషియన్లకు ఆయుధాలు అమ్ముతున్నట్లు ఒక్క ఫిర్యాదు చేశారట. ఈ విషయాన్ని ఇటీవలి బోర్నియోనుంచి తిరిగివచ్చిన ఒక బ్రిటిషుఉద్యోగి వెల్లడించాడు.

యుద్ధ పరిస్థితి

ఇండోనీషియన్లు అంబరావా ప్రాంతంలో బలగాలను అధికం చేసుకుంటున్నారు. అయినా, మధ్య ఇండోనీషియా నుంచి సేనలు అధికంగా సురబాయా వైపునే వెళుతున్నాయి. ఈ నగరం పరిసరంలోని డార్మోఅనే ప్రదేశం ఇంకా ఆక్రమింపబడలేదు. బ్రిటిషువారు ఆప్రదేశాన్ని వశం చేసేసుకుంటున్నారు. జాగ్‌జకర్తాలోని ఇండోనీషియన్ల రేడియోపై మిత్రవిరోధనాలు మళ్ళీ బాంబులు వేశాయి. ఇక్కడ విచక్షణలేకుండా బాంబులు వేయబడుతున్నాయనీ, రమ్యమైన జోక్యం కలిగించుకోవాలని ఇండోనీషియా రేడియోలో ప్రకటించారు సురబాయాలోని బలగాలకు ఆహారం కావాలనికూడా ప్రకటించారు.

డచ్చిసేనలు జావాలోదిగే అవకాశం ఉండాలి

డచ్చిసేనలు జావాలోదిగి, తిరుగుబాటును అణిచివేసే అవకాశం ఉండాలని లాగ్మన్ అనే డచ్చి వ్యక్తి అన్నాడు.

ఇండోనీషియా జాతీయోద్యమాన్ని అణిచివేయడం తమ ఉద్దేశంకాదనీ, వారితోకలిసి పనిచేయాలనే తమ అభిప్రాయం అనీ, బ్రిటిషు, డచ్చిబలగాలు శాంతిభద్రతలను ఏర్పరచడమే అందుకు ముందుగా జరగవలసినపనీ అతడు అన్నాడు.

డచ్చివారు డా॥ సోకర్నోతో వ్యవహారం జరుపజాలరనీ, ప్రధాని షరీర్‌తో మాట్లాడడానికి సంసిద్ధులేననీ అయితే షరీర్ ప్రధాని హోదాలోకాక, ఇండోనీషియా జాతీయవాదుల నాయకుడుగా వ్యవహరించాలనీ అతడన్నాడు.

ఢిల్లీ విచారణలో ప్రాసిక్యూషన్ సాక్షుల విస్పష్టప్రకటన

ఏ పరిస్థితిలోనూ జపాన్‌వారికి లొంగరాదని ఉద్యోగుల ఉత్తరువు

సాక్ష్యం ఏవిధంగా చెప్పవలసిందీ ముందు శిక్షణ ఇచ్చినట్లు ప్రాసిక్యూషన్‌సాక్షి ఒప్పుదల

లాల్ ఖిల్లా, న్యూఢిల్లీ నవంబరు 28 ఈరోజు మధ్యాహ్నము కోర్టుమార్షల్ వారియెదుట జరుగుతూవున్న ఆ హిం. పౌజు విచారణలో ఒక ప్రాసిక్యూషన్ సాక్షిచేత భూలాభాయి దేశాయి సాక్షి కోర్టుకు రావడానికి పూర్వమే ఏమి సాక్ష్యము చెప్పవలసిందిన్నీ తెలుసుకొన్నట్లున్నా తేదీలు వప్పగింత పెట్టినట్లున్నా చెప్పించినాడు.

ఈసాక్షి సాదుల్లాఖాన్ ఆ. హిం. పౌజులో ఉండి ఇప్పుడు బ్రిటిషు ఇండియా దండు కొలువులో ఉన్నాడు. బర్మారంగములోనూ, పోపాకొండెలలోనూ ఆ. హిం. పౌజు వ్యవహారాలన్నీ పాఠము ఒప్పగించినట్లుగా చెప్పడము మొదలుపెట్టినాడు. సుగుబ్బసింగు ధిల్లాన్‌ను ఆనవాలు పట్టినాడు. ఆ. హిం. పౌజులోనుంచి పలాయనము అయ్యేవారిని చంపివేస్తామని ధిల్లాన్ భయపెట్టినట్లున్నూ చెప్పినాడు. పలాయనము అయినవాణ్ణి ఒకణ్ణి ముగ్గురు ముద్దాయిలలో ధిల్లాన్ కాల్చివేసినట్లున్నూ చెప్పినాడు. పైగా స్థలాలవిషయములోనూ, తేదీలవిషయములోనూ సాదుల్లాఖాన్ ఖచ్చితముగా చెప్పినాడు. సాక్ష్యము చెప్పడము అయ్యేసరికల్లా దేశాయి క్రాస్ పరీక్షకు తగులుకొన్నాడు.

దేశాయిప్రశ్న:—నీవు దినవర్య వ్రాసిపెట్టుకొన్నావా?

సాక్షి:—నాకు వ్రాయడమూ చదవడమూ రాదు.

ప్రశ్న:—అట్లా అయినట్లయితే నీవు చెప్పే తేదీలన్నీ ఎట్లా జ్ఞాపకము పెట్టుకొన్నావు?

సాక్షి సమాధానము చెప్పడానికి తటపటాయించినాడు. అప్పుడు దేశాయి "నీవు ఇక్కడికి రావడానికి పూర్వము ఈ సాక్ష్యము పాఠం చెప్పినారు నీకు!" అన్నాడు.

సాక్షి:-నేను ఏమి సాక్ష్యము చెప్పవలసిందిన్నీ చెప్పినారు.

ప్రశ్న:-తేదీలన్నీ ఒప్పగించేట్లు చేసినారు?

సాక్షి:-అవును.

ఈ సాక్షి హిందుస్థానీలో చెప్పినదంతా ప్రశ్నలూ జవాబులతో సహా ప్రతిమ్‌సింగ్ కోర్టువారికి ఇంగ్లీషులో తర్జుమాచేసినాడు. ఈయన కోర్టువారిలో ఒకడు.

దేశాయి క్రాసుపరీక్ష అయిపోయిన తరువాత ప్రాసిక్యూషన్‌వారు సాక్షిని రీ ఎగ్జామినేషన్ చేయలేదు.

మొదట సాక్ష్యము చెప్పేటప్పుడు సాదుల్లాఖాన్ దండులో ఎప్పుడు చేరిందిన్నీ దండులో మలయాకు ఎప్పుడు చేరిందిన్నీ చెప్పగలిగినాడు కాని ఆ. హిం. ఫౌజులో ఎప్పుడు చేరిందిన్నీ చెప్పడానికి తికమక పడ్డాడు. అయితే బర్మారంగములో రిజిమెంటులో ఎప్పుడు తిరిగి చేరిందిన్నీ చెప్పగలిగినాడు.

పలాయనము అయ్యేవారిని చంపివేస్తామని ధిల్లాన్ చెప్పడమే కాకుండా, జపానువారి ఉత్తరువుల ప్రకారము నడుచుకోవలసిందని చెప్పినట్లున్నూ సాక్ష్యము యిచ్చినాడు.

ఈ సాక్షి తరువాత సాక్షి లాంసు నాయకు మహమ్మద్ సయ్యద్ మూడో ముద్దాయి సహగాల్‌ను కూడా కలిపివేసినాడు.

బర్మాలో మింగల్‌డన్‌వద్ద ఆ. హిం. ఫౌజువారితో సుభాషచంద్రబోసు యుద్ధములో కష్టపడలేనివారు యుద్ధరంగములోకి పోనవసరములేదనిన్నీ వెనక ఉండిపోవలసిందనిన్నీ అట్లా ముందుకు పాలేని

2 వ పేజీ చూడుడు

అమెరికా సోవియట్ రష్యాతో యుద్ధానికి అభిముఖమవుతున్నదా?

మిత్రరాజ్యాల వ్యవస్థలో అమెరికా వహించే పాత్రవిషయమై సెనేటర్ల తీవ్ర విమర్శ

వాషింగ్టన్, నవంబర్ 28: 'అమెరికా నిశ్చయంతో, శీఘ్రగతిని రష్యాతో యుద్ధానికి అభిముఖమౌతున్నది' అని సెనేటర్ ఎడ్విన్ జాన్సన్ ఇవ్వాళ సెనేట్‌లో జరిగిన ఒకచర్చ సందర్భంలో అన్నాడు.

మిత్రరాజ్యాల వ్యవస్థలో సభ్యత్వ రూపంగా, అమెరికా వైఖరి బాధ్యతా విషయమై ఈ చర్చ జరిగింది.

అనుమానం, బుకాయింపు, సమాధాన పర్చడం ఇవన్నీ కలిసి జపానులో యుద్ధం తెచ్చాయి. ఈనాడు మనం తరుణవయస్కులైన యువకులను సైన్యంలో చేర్చుకుని బుకాయింపు ప్రయత్నిస్తున్నాము. అయితే అందువల్ల మనల్ని మనమే మోసగించుకుంటున్నాము. మనం ఉత్తి పిస్తోలును పట్టుకున్నామని రష్యాకు తెలుసు. మన దేశీయులైన ఆ దేశానికి గల అసహ్యాం గంట గంటకూ హెచ్చుతోంది.

భయాకుల చర్యలూ, సమాధాన పర్చడం, ఓటమి మనస్తత్వం ఇవన్నీ పోయి వీరాలి. అని సెనేటర్ జాన్సన్ అన్నాడు.

మిత్రరాజ్యాల వ్యవస్థతో వ్యవహరించడంలో అధ్యక్షునికి ఉండే అధికారాలకు హద్దు ఉండాలనీ, కాంగ్రెస్ అంగీకరించినికే అధ్యక్షుని ఇష్టప్రకారం అన్నీ జరగకూడదనీ వాదించాడు.

ప్రపంచము, నాగరకతకు ఉజ్జ్వాసన చెప్పే మరో యుద్ధంలో దిగబడిపోతున్నదని డెమోక్రాట్ పక్షానికి చెందిన సెనేటర్ బర్టన్ వీలర్ అన్నాడు.

దురాక్రమణదారులనేవారు ఈనాడు మనకు ప్రియతములూ, శాంతికాముకులూ అయిన మిత్రులైనారు. రష్యా యుద్ధం కోరుకున్నదంటే నేను నమ్మలేను. ఏమైనప్పటికీ రష్యాను సమాధానపరచ ప్రయత్నించారాదు. యూరప్ ప్రజలను బానిసలుగా చేసే అవకాశం ఆ దేశానికి ఇవ్వడానికి మనం ఈయుద్ధం చేయలేదని స్పష్టంగా చెప్పాలి అని అతడన్నాడు.

చైనాలో అమెరికా విధానం

మార్షల్ నియామకంవల్ల మారదు

అమెరికన్ ప్రభుత్వ కార్యదర్శి బైరన్సు ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 28. చైనాలో మేము అవలంబిస్తున్న విధానంలో మార్పేమీ రాలేదు. ఉత్తరచైనాలో సేనలను ఉంచడంద్వారా మేము శరణాగతి మరతులను అమలుచేస్తున్నాము. చైనాలోని కక్షులను సమైక్య పరచడానికి మా పలుకుబడిని ఉపయోగించాలనే మేము అభిలషిస్తున్నాము' అని అమెరికా రాజ్యాంగ శాఖ కార్యదర్శి డీన్సు బైరన్స్ ఒక ప్రకటనచేశాడు.

చైనాలో అమెరికా రాయబారిగా ఉంటూంటిన జనరల్ పాట్రిక్ హర్లీ రాజీనామా నివ్వడం, ఆస్థానానికి జనరల్ జార్జి మార్షల్ నియమితుడు కావడం వీటిని పురస్కరించుకుని ఇతడు ఈ ప్రకటన చేశాడు.

జనరల్ హర్లీ రాజీనామా నిచ్చాడన్న వార్త ప్రకటితమైన తర్వాత బైరన్స్ హర్లీకి టెలిఫోన్ చేశాడట. ఫలితంగా రాజీనామా నివ్వడానికి హర్లీ గట్టిగా నిశ్చయించుకున్నట్లు అతనికి తెలిసిందట. సోమవారంనాడు కాంగ్రెస్‌లో చేయబడిన తీవ్ర విమర్శలే అందుకు కారణమని కూడా తెలిసిందట.

ముక్డెన్‌లో చైనా బలాలకు ప్రవేశం

సోవియటు అధికారుల అంగీకారం

చుంకింగ్, నవంబరు 28. మంచూరియాయొక్క ముఖ్యనగరాలలో నొకటగు ముక్డెన్‌లో చైనా కేంద్రప్రభుత్వసేనలు ప్రవేశించటానికి సోవియటు అధికారులు అనుమతించియున్నారని "వర్కు టెయిలీ న్యూస్" అనే పత్రిక యీదినం తెలిపినది. ఇతరసమస్యలు పరిష్కారం కావలసియున్నప్పటికీ ముక్డెన్ ఛాంగ్‌చున్ విమాన స్థావరాలను చైనాప్రభుత్వాధికారులవశంలో పెట్టటానికి సోవియటు అధికారులు ఉద్దేశించియున్నట్లు తెలుస్తున్నదనియు చైనావైమానికులు ఏతుణం లోనైనా అక్కడికి జళ్లవచ్చుననియు, ఆ పత్రిక వ్రాసినది.

వెనుక అమెరికా చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా నుండిన జనరల్ జార్జిమార్షలుగారిని చైనాయందు రాయబారిగా నియమించడం చుంకింగ్ ప్రజలకు నాలా ఆశ్చర్యం కలిగింది. రాయిటరు.

కార్మికప్రభుత్వంవల్ల బ్రిటనుకు అనర్థం ఏర్పడిందట!

మాజీప్రధాని చర్చిల్ ఆరోపణలు

లండన్, నవంబరు 28: కన్సెర్వేటివ్ పక్ష సభ్యులు చాలామంది హాజరైన సమావేశంలో ఉపన్యసిస్తూ చర్చిల్ ప్రస్తుతం పరిపాలన సాగిస్తున్న కార్మిక ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేశాడు. పైన్యోద్యాసన కార్యక్రమం సక్రమంగా, వేగంగా సాగడంలేదనీ, సర్ స్టాఫర్డ్ క్రిప్స్ అధ్వర్యాన మోటారు పరిశ్రమ ఏమీ బాగుపడలేదనీ మాజీ బ్రిటిష్ ప్రధాని ఖండించాడు.

విన్‌స్టన్ చర్చిల్ ప్రసంగంలోని వివరాలు:

"బ్రిటనులో యెక్కడి కార్యకలాపాలు, అక్కడ స్తంభించిపోయినవి. అందుకు ఈ కార్మిక ప్రభుత్వమే కారణం. దేశం పతనమై మునిగిపోయేటట్లు చేసే పద్ధతిని సూచించడానికి బదులుగా తమసోషలిస్టు సిద్ధాంతాన్ని ప్రచారం చేసుకోడానికే ప్రభుత్వం తాపత్రయపడుతున్నది. యుద్ధంలో విజయం చేకూరగానే వోటర్లందరూ ఏకమై నన్ను అధికారంనుంచి తొలగించినప్పటికీ, సక్రమ పరిస్థితులు యేర్పడే వరకూ కన్సర్వేటివ్ పక్షానికి నాయకుడుగా వుండడం అవసరమనే నేను భావించాను. పార్లమెంటు యెన్నికలలో ప్రజలు వోటే దేశానికి ఇంత ఘోరమైనవిపత్తును తెచ్చిపెట్టింది. దేశీయవ్యవహారాలు అంత అస్వస్థమైవున్న ఈ దౌర్భాగ్య పరిస్థితి నుంచి దేశాన్ని పైకి తీయడానికి కన్సర్వేటివ్ పక్షం యెందుకు నాయకత్వం వహించకూడదో నాకు కారణం కనిపించడంలేదు. బ్రహ్మాండమైన సంగ్రామంలో దేశాన్ని ముక్తిచూపించిన కన్సర్వేటివ్ ప్రస్తుత విషమస్థితినుంచి కూడా కాపాడగలరు. విదేశీయుల దురాక్రమణ జరగనుతుందనే భయం ఇప్పుడు లేనిమాట నిజమే. కాని మిగతా ప్రమాదాలు లేకపోలేదు. ఈ ప్రమాదాలు బ్రిటిషు సమాజంలోని వివిధ వర్గాలవారూ అనుభవించే ఐశ్వర్య స్వాతంత్ర్యాలను అపహరించివేయవచ్చు.

మీ వోటుయొక్క

పవిత్రతకు

అవసరమైనది . . . . . సరియైన ఆలోచన

మీరు, మేము, ఇతరులు

ప్రతివారు తన అంతరాత్మలో తన స్వదేశముకొరకు పాటుబడుదురు.

అతని తత్వముగాని, కులముగాని, ఆశగాని, హోదాగాని, మరియొక విధముగా సేవ చేయించును.

కాంగ్రెసు

ధైర్యస్థైర్యములతో జాతి ఐక్యతకు పాటుబడుచున్నది

దానికి కుల హోదా తత్వ, ఆశల తారతమ్యము ఏమియు లేదు.

సురజ్‌మల్సు

వజ్రములలో

సరాసరి, నిజాయితీ వ్యాపారమునకు పాటుబడినను

మధ్యపార్టీలు

వజ్రముల వ్యాపారములో వాలమంటి వున్నారు. వారు సంకేతములను పురికొల్పుతారు. ఈమధ్య పార్టీలను దరిజేరనీయకుము. సరాసరి అమ్మకములవల్ల మాకు నిజమైన లాభమును పొందగలము.

మీరు నమ్మేవారిని బాగా తెలిసికొనండి

"మీరు నమ్మగల"

నగలవర్తకులు

313, ఎస్‌ప్లనేడ్ మదరాస్.

మద్రాసు రేసులు
1945-46
డిశంబరు వీటింగు

1945 డిశంబరు 1
శనివారము

కాఫీలేమి

చౌకగానున్న స్టాండర్డు సిగరెట్లు
అమ్మబడానికి ప్రతిగ్రామము, నగరము, పట్టణములోను మంచి మరగుల వాడ ఏజంట్లు కావలెను.
FEDERAL CIGARETTE Co.,
No. 330, LAHORE.

మేలురకపు డిసెంబరు స్పిరిట్
టోపుగను, చిల్లరగను సరసమైన రేట్లకు దొరకును. మాకు వ్రాయ గోరెదము.
కె. సి. పి. లిమిటెడ్., డిస్టిలరీ,
పుయ్యూరు, కృష్ణాజిల్లా.

ఉబ్బసం మందు
ప్రపంచ ఖ్యాతిగాంచిన "అక్షణభూతి" ఉబ్బసమును ఒక మోతాదులో పోగొట్టును. 19-12-45 పౌర్ణమి నాడు దీనిని రోపవలెను. కాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.
SEBAK SREE JANAKI SEWASHRAM,
P.O. Chitrakot, U.P.

పుస్తకములు
కీ॥ శే॥ తేపమ్మల రాజగోపాలరావు పంతులుగారి రచనలు. 10 పుస్తకములు రు 3 మాత్రమే. (పోస్టేజి ప్రత్యేకము.) ఆంధ్ర సరస్వతి గ్రంథ మాల. 13 వ అడ్డరోడ్డు. బ్రాడీపేట. గుంటూరు.

జగత్ప్రసిద్ధిగాంచిన సెక్సు స్పెషలిస్టు
మీరు అలసినట్లుగాను, బలహీనముగాను వున్నట్లయితే సిటీలో పేరొందిన సెక్సు స్పెషలిస్టు - డాక్టరు నారూ గారితో స్వయముగా సంప్రదించుడు. వారు మిమ్ములను బాగా పరీక్షచేసి, మీరు నీరసించిన దానికి సరియైన చికిత్స సలహా యిచ్చెదరు. మీ బలహీనతకు కారణమును తెలిపి, మీకు తృప్తి కలుగునట్లుగా చికిత్స చేసెదరు. ప్రత్యేకముగా రక్తము, గర్భకోశ సంబంధమైన వ్యాధులకు, అకాల వృద్ధాప్యమునకు చికిత్సచేసి తిరిగి పునర్యౌవనమును చేకూర్చెదరు. డాక్టరు నారూ, నారు హాస్పిటల్ 24 బ్రాడ్వే, మదరాసు, మరియు నారూ హాస్పిటల్, 233 అవెన్యూ రోడ్డు, (సిటి మార్కెట్ సైడ్) బెంగుళూరు సిటీ. సంప్రదించు వేళలు: ఉ॥ 8 మొదలు 12 గం॥లు సా॥ 4 మొదలు 8 గం॥ లవరకు. ఆదివారాలు, శెలవురోజులలో గూడ తెరచియుండబడును. జవాబులకు పోస్టేజి పంపుడు. మద్రా:—స్త్రీల జబ్బులన్నియు నూటికి నూరుపాళ్లు గ్యారంటీతో బాగుచేయబడును. అంతయు రహస్యముగా వుంచబడును.

కాంతి
గర్భశోకరోగనివారిణి
ప్రతి వనితకు, గర్భకోశసంబంధమైన వ్యాధులనుండి విముక్తి కొసగి, ఆనందం చేకూర్చుతుంది.

వైజాగపట్నానికి, ఆంధ్ర జిల్లాలకు, తమిళనాడుకు ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్స్,
సికింద్రాబాదు-బెజవాడ-మధుర.

రాత్రి పుచ్చుకొనువారి
కాయ
గంటలలో వీర్యవృద్ధిగల్గించు దివ్యౌషధము
పి. పుల్లయ్య బ్రదర్సు బెజవాడ

గంటల పంచాంగము

పార్థివ సం॥ కార్తిక బ॥ ఏకాదశి 1945 సం॥ నవం 30 శుక్రవారం
శు॥ ఏ ప 2-27 మా ప 8-22 వర్జ్యం సా 5-7 మొ 6-52 కు. మాన్యతిథి
బ॥ ద్వాదశి డిశంబరు 1 శనివారం
శు॥ద్వా సా 4-15 చిత్త ప 10-35 వర్జ్యం సా 4-45 మొ 6-31 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ కార్తిక బ॥ ఏకాదశి
శుక్రవారము

చైనా కర్తవ్యం

ద్వితీయ ప్రపంచసంగ్రామము ముగింపుకు రాకమునుపె తృతీయ సంగ్రామము ఎప్పుడు ఎక్కడ అను ప్రశ్నలు బయలుదేరినవి. సుస్థిరశాంతి స్థాపనా యత్నములు జరుగుటతో బాటు మూడవ సంగ్రామమునకును విపుల సన్నాహములు సాగుచున్నవి. ఎప్పుడు, ఎక్కడ అను ప్రశ్నలకు మధ్య ప్రాచ్య, దూరప్రాచ్య దేశములందలి ఘటనలు సమాధాన మొసగినవి. తన రాయబారి పదవికి రాజీనామా నిచ్చుచు హార్లీ ఈ విషయమునె స్పష్టము చేసెను. తృతీయ సంగ్రామము సన్నాహ దశలో నున్నదని ఈయన హెచ్చరించెను. సామ్రాజ్యశక్తులు పూర్తిగ నశించి, ప్రపంచమున పరాధీన దేశము లనునవి అపరూపమగు వరకు యుద్ధము లనివార్యమను భారతీయులకు హార్లీ ప్రకటనయం చెట్టి విశేషమును కన్పించదు. చైనాయందు వివిధ సామ్రాజ్య శక్తుల వ్యూహము విషయమై వీరి యభిప్రాయములును నూత్నములుగావు.

సామ్రాజ్య దేశములన్నియు తమ యధీన దేశములందు ఒకే విధానమును అనుసరించుచున్నవి. విభజించి పాలించుటె వీరి పద్ధతి. భారత దేశమును బ్రిటిషువారా ప్రకారముగనె పాలించుచుండిరి. ఫ్రాన్సు, హాలెండు దేశములును తమ సామ్రాజ్యమునం దిట్టి విధానమునె అనుసరించు చున్నట్లు సామ్రాజ్యచరిత్ర స్పష్టము చేయుచున్నది. నేడు చైనాలో బ్రిటను, అమెరికా, రష్యాలు అదే విధానము ననుసరించుట వలన చైనాలో వీరికి గల యపేక్షల స్వభావము స్పష్టమగుచున్నది.

పాశ్చాత్య సామ్రాజ్య శక్తులు ఆసన్నమై యున్న అవసానదశను గ్రహించెను. తమ సామ్రాజ్య జీవితమును మరి కొంత కాలము హెచ్చించుకొనుటకు క్రొత్తఎత్తులు ఎత్తినవి. ఈ ఎత్తులు ప్రారంభ దశలో ఫలితముల సమకూర్చినవి. కాని ఆసియావాసులు దైతన్యమును బొంది, ఏకమై, ఆసియా ఐక్యతమైననే, స్వాతంత్ర్యము, శాంతి, ఆధారపడి యున్నవని గ్రహించిన మరుక్షణములో సామ్రాజ్యముల విచ్ఛిత్తిజరుగును.

ఆసియాభవిష్యత్తేగాక, ప్రపంచ భవిష్యత్తుసంబంధము చైనా, ఇండియా దేశములపై నాధారపడియున్నది. చైనా స్వతంత్ర దేశమైనను, భారత దేశము పరాధీన దేశమైనను వర్తమానకాలమున రెండును ఒకే స్థితిలో నున్నవి. భారత దేశమున బ్రిటన్ మనసమస్యను రేవపేసి హిందూముస్లింతగాదాలను ప్రోత్సహించి తన యాధిపత్యమును నెలకొల్పుకొనినది. అమెరికా అనేక విధముగ చైనాయందు జాతీయ, కమ్యూనిస్టుపక్షముల విభేదములు వృద్ధిపరచి తన ప్రాపకమును నెలకొల్పుకొన ప్రయత్నించుచున్నది. క్యుమింటాంగ్ యెనాన్ ప్రభుత్వములు అమెరికన్ సామ్రాజ్య వ్యూహమున చిక్కుకొని, సంకుచితవిధానములననుసరించి తమ విరోధిని బలపరచుచున్నవి. పర్షియా విషయమున ప్రత్యేక శ్రద్ధ వహించి సేనల నుపసంహరించుకొనవలసిందని రష్యా బ్రిటనులకు సూచన చేసిన అమెరికా, చైనా విషయమున ఇట్టి విధానము నవలంబించుట చిత్రముగ కన్పించవచ్చును. కాని అమెరికా ఫిలిప్పీన్సులో అనుసరించిన ధోరణిని గమనించిన వారికి చైనా విధాన మెట్టి ఆశ్చర్యమును కలిగింపదు.

హార్లీ రాజీనామా, అనంతరము ఆయనచేసిన ప్రకటన చైనాపక్షముల స్వధర్మ నిరతులుగ చేయ కలిగిన చైనా సమస్యయే గాక, అఖిల ఆసియా సమస్యకూడ పరిష్కారము కాగలదు. చైనా కమ్యూనిస్టులు, క్యుమింటాంగ్ పక్షము వారు నిజస్థితిని తెలుసుకొని తమ అంతర్యుద్ధమును విరమించి ఐక్య చైనా కొరకు తద్వారా ఆసియా ఐక్యతకు కృషి చేయుటకు మంచి తరుణము సంప్రాప్తించినది. ఈ యవకాశమును జారవిడచిన వీరున్నూ ఇతర ఆసియా దేశములతో బాటు పాశ్చాత్యసామ్రాజ్యముల బానిసలుగ నుండవలసివచ్చును,

ఇట్టి విషమావస్థను నివారించుటకు చైనాపక్షములు ప్రయత్నించునా?

జవహ్రీలాలు నెహ్రూ సందేశం

శ్రీమతి అమ్ముస్వామినాథన్ గారికే వోట్లు యివ్వండి

అలహాబాదు, నవంబరు 27: పండిత జవహర్‌లాలు నెహ్రూ గారు తమ శిష్యుడు కాంగ్రెసు కమిటీ ద్వారా మద్రాసు నగర వోటర్లకు యీ క్రింది సందేశమును పంపిరి.

కేంద్ర అసెంబ్లీ ఎన్నికలలో మద్రాసు వోటర్లు తప్పకుండా కాంగ్రెసు అభ్యర్థి యగు శ్రీమతి అమ్ముస్వామి నాథన్ గారికే తమ వోట్లు యిచ్చెదరని నమ్ముచున్నాను ఏమైనప్పటికీ, కాంగ్రెసు అభ్యర్థికే వోటర్లు తమ వోట్లను యివ్వాలి కాంగ్రెసు అభ్యర్థి దేశస్వాతంత్ర్యమును జెంటసే సాధించుటకు దీక్ష వహించియున్నాడు. కులభేదములను శాఖాభేదములను పాటించక కాంగ్రెసు అభ్యర్థికే వోట్ల నివ్వండి. కాంగ్రెసు అభ్యర్థిగా నుండుటకు అమ్ముస్వామినాథన్ సతి అర్హురాలు. ఆమె మీ అందరి ఆదరణాభిమానములను పొందదగినదే.

* * *

డిశంబరు 1 వ తేదీ కేంద్ర శాసన సభ ఎన్నిక దిన మగుటచే ప్రభుత్వ కార్యాలయాలకే సెలవు గాని బ్యాంకులకు వ్యాపార సంస్థలకు సెలవులేదని ప్రభుత్వవారు ద. ఇ. వాణిజ్య సంఘానికి తెలిపిరి.

డిశంబరు 1 తే సుప్రస్పందము లు మధ్యాహ్నం జరుగును కావున, వాటికి పోవువారు ఉదయం వోటులేసి పోవచ్చును గనుక పోలింగురోజున రేషులు మూసివేయ నవసరం లేదని ప్రభుత్వం వారు కార్పొరేషను కమిషనరుకి వ్రాసిరి.

మదరాసు రాష్ట్ర శాసనసభల ఓటరుల జాబితాలు కలక్టరు కచేరియందు ప్రకటింపబడినవి. సుమారు 2 లక్షల మంది ఓటరులు గలరు. ఇటీవల దరఖాస్తుల వలన 50,000 మంది చేర్పబడిరి.

మదరాసు కార్పొరేషనువారు యీ నెల రెండవ తేదీ నుండి దినమునకు 1500 పళ్లపాలు గలవులకు బాలింత దూలింతలకు ఉచితంగా యిస్తూ వుండేవారు, 9 తేదీ నుండి 1800 పళ్లకు పెంచిరి.

జాన్ అమెరికి మరణ శిక్ష

దేశద్రోహి నని ఒప్పుకున్నాడు

అప్పీలు అవకాశంలేదు

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

లండన్, నవంబరు 28: మాజీ ఇండియామంత్రి అమెరీ కుమారుడు జాన్ అమెరీ దేశద్రోహం, రాజద్రోహం చేశాననీ, నేరస్థుడినేనని ఒప్పుకున్న కారణం చేత ఈరోజు మరణశిక్ష విధించబడినది.

ఇతడి విచారణ ఆరునిమిషాలకంటే ఎక్కువసేపు పట్టలేదు. జాన్ అమెరీ వయస్సు 33 సంవత్సరాలు. జర్మనీకి అనుకూలంగా రేడియోలో యుద్ధప్రచారం చేసి మరణశిక్షకు పాల్పడిన బ్రిటిషువారిలో ఇతడు రెండవవాడు. మొదటివ్యక్తి 'లార్డ్ హాహా'; అసలుపేరు విలియం జాయిస్. జాయిస్‌కు ఇదివరకే ఉరిశిక్ష విధించారు.

కోర్టులో బోనెక్కి న్యాయమూర్తి హంఫ్రీస్‌కు జాన్ అమెరీ ఇలా తెలియజేశాడు: "నామీద ఆరోపించిన నేరాలన్నిటినీ నేను ఒప్పుకుంటున్నాను."

"కోర్టువారు నీకు మరణశిక్ష ఎందుకు విధించకూడదో ఏదైనా కారణం చెప్పగలవా?" అని కోర్టు నుగుస్తా ప్రశ్నించగా చెప్పలేనని జాన్ అమెరీ సమాధానం ఇచ్చాడు.

అంతట న్యాయమూర్తి చెప్పిన తీర్పు ఇది "ఈకేసులో వాజ్మూలాలను పరిశీలించాను. నీవు చేసిన నేరాలన్నీ బుద్ధిపూర్వకంగా తెలిసి జేసినవేనని ఋజువవుతున్నది. నీదేశస్థులు కొందరు హెచ్చరిక చేసినప్పటికి వినక నీవు దేశద్రోహకరమైన పనులుచేశావు. రాజద్రోహం చేసినట్లు నీకై నీవే ఒప్పుకుంటున్నావు కాబట్టి, సజీవుడవై వుండడానికి నీహక్కును నీవు కోల్పోయిన వాడవైనావు."

జాన్ అమెరీ మొదటిసారిగా జర్మనీ నుంచి 1942 లో రేడియోలో ప్రసంగించాడు. బుద్ధిపూర్వకంగా తనకై తానే ఆ ప్రచారం సాగిస్తున్నట్లు కూడా అప్పుడు చెప్పుకున్నాడు.

నేరాలన్నీ ఒప్పుకున్నాడు కాబట్టి జాన్ అమెరీ,విలియం జాయిస్ మాదిరిగా లార్డ్స్ సభకు అప్పీలు చేయడానికీలేదు. జాయిస్ అప్పీలు వచ్చేనెలలో విచారణకు రావచ్చు. నాజీలకు అనుకూలంగా రేడియో ప్రచారంచేసిన నార్మన్ బెయిలీ స్టీవార్డుపై కూడా దేశద్రోహ నేరంకింద విచారణ జరగవలసివున్నది. నార్మన్ బెయిలీ "అసలు లార్డు హాహా."

మద్రాసు కార్పొరేషను

కొల్పుల నిరసనం

మదరాసు, నవంబరు 28. మేయరు ఎన్. శివరాజుగారి అధ్యక్షతను కార్పొరేషను సాధారణ సమావేశము జరిగినపుడు, ఎం. ఎస్. సుబ్రహ్మణ్యం గారి ప్రతిపాదనపై సభ నిలుపుచేయబడెను.

టి. జి. లక్ష్మణస్వామి మదల్యారు గారు, మన్నూరు కలకత్తా బొంబాయి కొల్పులకు నిరసనం తెల్పుటకై సభ నిలుపుచేయాలని తీర్మానింప నోటీసు యిచ్చియుండిరి. కాంగ్రెసుపార్టి సభ్యులంతా హాజరయిరి. తక్కినవారు తొక్కుపగ వచ్చి కార్పొరేషను రెవెన్యూఆఫీసరుగారు, కమిషనరుగాను పనిచేసిన దొన్నలశాఖవయ్యగారు చనిపోయినందుకు విచారం తెల్పుచు జి. నారాయణస్వామి నెట్టిగారు ప్రతిపాదించగ ఆమోదించబడెను.

తరువాత టి. జి. లక్ష్మణస్వామి మదల్యారు లేచినిలువగానే మేయరు కూర్పొమనెను. దామోదరం నాయుడుగారు లేచి ఏదో ఆక్షేపణతెలిపిరి. కొంచె గడబిడగ నుండెను. ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు గారు "సభ నిలుపుచేయాలని ప్రతిపాదించుచున్నాను" అని కారణం తెలపకుండా నుడివిరి. లక్ష్మణస్వామి మదల్యారుగారు తమ తీర్మానం తిరిగి ప్రతిపాదించదలచేసరికి మేయరు యిద్దరు నిలుపరాదనిరి. సుబ్రహ్మణ్యయ్యరుగారి తీర్మానం ఆమోదించబడినట్లు ప్రకటించబడెను. సభ ముగిసెను.

కాంగ్రెసుపార్టీవారు ఆ. హిం. ఫౌజు విచారణ నిరసించుచు వేరొక తీర్మానం ప్రతిపాదించ వలసినట్లు నాయకుడు తెలిపెను.

ఆంధ్రమహాసభ

ఆంధ్రమహాసభ గుంటూరులో సర్ విజయరాగారి అధ్యక్షతను డిసెంబరు 26, 27, 28 తేదీలలో జరుగునని ప్రధాన కార్యదర్శి శ్రీ హరిసర్వోత్తమరావుగారు వ్రాస్తున్నారు

ఆజాద్ హింద్ ఫౌజ్ విచారణ

ప్రాసిక్యూషన్ సాక్షులను ముందు శిక్షణ

1 వ పేజీ తరువాయి

వారు వారి పేర్లను తెలియజేయవలసిందని చెప్పినట్లున్నూ చెప్పినాడు. పోపా కొండలవద్ద ఆ హిం. ఫౌజువారికి దెబ్బతగలగా తాను వారిలోనుంచి పారిపోయి బ్రిటీషు పక్షంలోకి చేరినట్లున్నూ చెప్పినాడు.

దేశాయి క్రాసుపరీక్షకు సమాధానము యిస్తూ షహమ్మద్ సయ్యదు ఇబ్బుల్లా ఒకరున్నూ, విమానాలభయముచేత మరొకరున్నూ యుద్ధరంగములోకి రాకుండా నిలిచిపోయినట్లున్నూ చెప్పినాడు.

దేశాయి ఇంకా ప్రశ్నించగా మింగల్ డక్‌లో సుభాషచంద్రబోసు రెజిమెంట్లను పరిశీలిస్తూ ఈ విధముగా ఉపన్యసించినట్లున్నూ చెప్పినాడు.

"హిందూదేశ స్వాతంత్ర్యముకోసము మీరు యుద్ధము చేయవలెను. కోట్లకొద్దీ మహా దరిద్రులయిపోయిన భారతీయ ప్రజకోసము మనము యుద్ధము చేయబోతున్నాము. కాబట్టి బహు కొద్ది డబ్బుతో తృప్తిపడవలెను. ఎక్కువగా రేషనులున్నూ లభించవు. దొరికిన రేషన్‌తో తృప్తిపడవలెను. మాతృదేశముకు మన విధ్యుక్తాన్ని నెరవేర్చేడము కోసము యుద్ధముచేయ బోతున్నాము."

ఈ విధముగా నేతాజి సుభాసబోసు చెప్పింది నేను అంగీకరించినాను."

మహమ్మద్ సయ్యద్ ఈరోజుకు ఆఖరు సాక్షి ప్రాసిక్యూషన్ తరపున ఇరవై రెండోసాక్షి.

వచ్చే బుధవారము ప్రాసిక్యూషన్ వారి సాక్ష్యాలు పూర్తికావచ్చును.

ఈరోజున ప్రాసిక్యూషన్‌వారి పదిహేడో సాక్షి దిలాసాఖాన్ సాక్ష్యముతో ఆరంభము. ఈతగాడు పంజాబు ఇన్ఫెంట్రి తాబూకువాడు. వాచాలుడు. సాక్ష్యము చెపుతూ సానవాజ్ ఖాన్ తన పటాలమువారికి భారత మహిళల మానము కాపాడే విషయములోనూ మర్యాదను కాపాడే విషయములోనూ, తమ మిత్రులయిన జపానువారిని కాల్చివేయవచ్చునని ఉత్తరువులు యిచ్చినట్లు చెప్పినాడు.

ఈసాక్షి ప్రాసిక్యూషన్ కవున్సెల్ ఒక ప్రశ్న వేసేసరికి పది విషయాలు గబగబా ఏకరువు పెడుతూవచ్చినాడు. ఈతని మాటల వేగానికి కోర్టు తర్జుమాదారు తట్టుకొనలేకపోయినాడు. ఈతడు సాక్ష్యము యిస్తూఉన్నంతసేపున్నూ ముద్దాయి సానవాజ్ ఖాన్ నెవిఒగ్గి వినసాగినాడు.

"మనము హిందూదేశానికి స్వాతంత్ర్యము సంపాదించినతరువాత ఇప్పుడు మనకు సాయము చేస్తున్న జపానువారు మనలను తొక్కి పట్టేట్లయితే వారితోనూ యుద్ధము చేస్తాము. ఇప్పుడయినా జపానువారు మిమ్ములను ఒక దెబ్బవేస్తే మీరు మూడు దెబ్బలు వారిని కొట్టవలెను. ఏమంటే మనది జపాను గవర్నమెంటుతో సరి సమాన ప్రతిపత్తిగల గవర్నమెంటు. మనము ఏ మాత్రమున్నూ వారి కన్నా తక్కువవాండ్లము కాము. మనము హిందూదేశము చేరిన తరువాత ఏ హిందూ వనిత విషయములో నయినా అపచారము జపానువారు చేస్తే ముందు నోటిమాటలతో మందలిస్తాము. ఇంకా ఆ ప్రవర్తనలో మార్పు లేకపోయినట్లయితే జపానువారిని కొట్టవచ్చును లేదా కాల్చివేయవచ్చును. ఆ. హిం. ఫౌజు హిందూదేశ స్వాతంత్ర్యము కోసము దేశప్రేమము కోసము పోరాడుతుంది. జపానువారి ప్రయోజనము కోసము పోరాడదు" అని సానవాజుఖాన్ ఆ. హిం. ఫౌజువారికి ఉపన్యాసము చేసినట్లుగా దిలాసాఖాన్ సాక్ష్యములో చెప్పినాడు.

హవల్దార్ నవాజుఖాన్ సాక్ష్యము యీవిధముగా చెప్పినాడు.

"రేషనులు నిండుకొన్నవి. బ్రిటీషువారిని దోచుమని ఉత్తరువులు చేసినారు. గొంగళ్లు, నిప్పుపెట్టెలు, సిగరెట్లు, పాలడబ్బాలు మొదలయినవి దొరికినవి.

రేషను చాలా మితముగా ఉండేది. బియ్యం-ఉప్పు-పూసె కొంచెము పంచదార యిచ్చేవారు. ఆ. హిం. పౌజు చాలా కష్టాలుపడి యుద్ధముచేసింది. రేషనుకు ఒక నియమము ఉండేదికాదు. దగ్గరలో తినబుచారాలు దొరికితే కావలసినంత ఇచ్చేవారు. కొన్నిరోజులు రేషన్లు కూడా లేకుండా కాలక్షేపముచేసేవాండ్లము. పది పదకొండు అవున్సుల బియ్యం రేషన్ యిచ్చేవారు. రేషను దొరకనప్పుడు దగ్గిర అడవులకు ఏవయినా పండ్లు దొరికితే తినేవాండ్లము.

ఆజాద్ హింద్ ఫౌజుకు సంబంధించిన సభలు, ఊరేగింపులు నిషేధిస్తూ గుంటూరు జిల్లా కలెక్టరు ఉత్తరువులు యెప్పుడు అనుమతి చెప్పుచు చీరాల విద్యార్థి ఫెడరేషన్ సంఘంవారు వి. గోపాలరావుగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానం చేసారు.

మాండేటరీ రాజ్యసమస్య

రష్యాసమాధానవైఖరి?

లండనులో మిత్రరాజ్య సంఘచర్చల వైఖరి

లండన్, నవంబరు 28. లోకశాంతి సంస్థ సర్వసభ్య సమావేశం వచ్చే జనవరి నెలలో జరపడానికి 'మిత్రరాజ్య ప్రెపరేటరీ కమిషన్' సభ ప్రస్తుతం లండనులో 'నర్సిహౌసు' భవనంలో జరుగుతున్నదనీ, 47 దేశాల ప్రతినిధులు హాజరైనారనీ అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి జాన్ పారిస్ తెలియజేస్తున్నాడు.

శాన్‌ఫ్రాన్సిస్కో మహాసభ సంచర్భంలో ఉత్పన్నమైన ధర్మకర్తృత్వ సమస్యా, వీటో అధికార సమస్యా, కొత్తగా యేర్పడిన పరమాణుశక్తిసమస్య వీటన్నిటిని గురించి తిరిగి వివిధదేశ ప్రతినిధులూ ఈనాడు తెర మరుగున చర్చలు జరుపుతున్నారు.

ప్రస్తుతం జరుగుతున్న 'ప్రెపరేటరీ కమిషన్' సాగిస్తున్న చర్చల ఫలితంగా కొన్ని 'టెక్నికల్ కమిటీలు' ఏర్పడినవి. ఈ కమిటీలు లోకశాంతిసంస్థ సర్వసభ్య సమావేశం జరిపే విషయమై చర్చను పూర్తిచేస్తున్నవి. శాన్‌ఫ్రాన్సిస్కో శాంతి ప్రణాళిక వెలువడిన తర్వాత గతనాల్గు మాసాలలో సంభవించిన ప్రపంచసంఘటనలను సభ్యులు పర్యాలోకన చేస్తున్నారు.

చర్చి హౌసు భవన ఆవరణంలో ప్రపంచశాంతి సంస్థ ఎదుర్కొనవలసిన ప్రధానమైన భావిసమస్యలపై పలువురు సభ్యులు పరిపరివిధాల ముచ్చటించుచుంటున్నారు.

శాన్‌ఫ్రాన్సిస్కో ప్రణాళికకేంద్ర అగ్రరాజ్య పంచకానికి "వీటో" అధికారం వుండకూడదని బ్రిటిషు మాజీ విదేశాంగ మంత్రి ఆంథోనీ ఈడెన్ ఇదివరకే సూచించాడు. ఈ శాంతి ప్రణాళికను మార్పుచేయడం భాగ్యమని ఇప్పుడు చాలామంది ప్రతినిధులు కోరుతున్నారు.

లండనులో అగ్రరాజ్య విదేశమంత్రుల సభజరిగినప్పుడే ధర్మకర్తృత్వ సమస్య ప్రాధాన్యం వహించింది. ఇప్పుడు జరుగుతున్న 'ప్రెపరేటరీ కమిషన్' కార్యవర్గ సభ్యులలో ఏ కాభిప్రాయం కుదరనికొన్ని సమస్యలలో ఈ ధర్మకర్తృత్వ సమస్య ఒకటి.

కొత్త మాండేటరీ రాజ్యాలను స్థాపించే వరకూ తాత్కాలిక కమిటీని ఒకదాన్ని ఏర్పాటుచేయడం అవసరమని బ్రిటిన్, అమెరికాలు అభిప్రాయపడినవి. ఈ సూచనను రష్యా బహు పట్టుదలతో నిరాకరించింది. ఇదివరలో జాతిసమితి ఆధ్వర్యాన ఏర్పడిన మాండేటరీ రాజ్యాలపైనా, వలసరాజ్యాలపైనా, జరిగే అంతర్జాతీయ ఆజ్మాయిషీలో తమ నూపాల్గొనని వ్యాలనీ, ట్రిపోలిటానియాపై తన మాండేటరీ పరిపాలన ఏర్పడాలనీ రష్యా, విదేశమంత్రుల సమావేశంలో కోరింది. ఈ వివాదం విషయంలో యిప్పుడు రష్యా కొంతవరకు సమాధానపడే సూచనవున్నట్లు విశ్వసనీయమైన వర్గంద్వారా తెలియవస్తున్నది. ఈ మిత్రరాజ్య ప్రెపరేటరీ కమిషన్ సమావేశానికి హాజరైన రష్యన్ ప్రతినిధి పేరు గ్రోమీకో. ఇతడు ఇటీవలనే మాస్కోకు వెళ్లివచ్చాడు కూడా. పరతంత్ర దేశాల పరిపాలన విషయంలో మిగతా అగ్రరాజ్యాలతో ఏదోవిధంగా సమాధానం కుదుర్చుకోవాలని రష్యా ఆకాంక్షిస్తున్నట్లు, అందుకు అనుగుణంగా ఉత్తర్వులు గ్రోమీకోకు అందినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశంలో ధర్మకర్తృత్వసమస్యపై తీవ్రచర్చ జరుగుతుందో, జరగదో చెప్పలేము. మొత్తంమీద ఇవన్ని మాండేటరీరాజ్యాలప్రసక్తి వచ్చినప్పుడు భావాలు పూర్తిగా వ్యక్తపడకపోవు.

పరమాణుశక్తి రహస్యం మిత్రరాజ్యాలన్నిటి హస్తగతమై వుండాలని ఈ సభకు వచ్చిన చిన్నరాజ్యాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవమయిన ప్రపంచసంస్థ ఏర్పడాలంటే వివిధఆయుధ నిర్మాణరహస్యాలూ ఆసంస్థ అధీనంలో వుండడం అవసరమని వీరి వాదన.

ఈ ప్రెపరేటరీ కమిషన్ సమావేశానికి హాజరైన ప్రతినిధులలో 22 మంది లోకశాంతిసంస్థ స్థిరకార్యాలయం అమెరికాలోనే వుండాలని కోరుతున్నారు. ఎనిమిదిమందిమాత్రం యూరపులో వుండాలంటున్నారు. 24 రాజ్యాల ప్రతినిధులు (మొత్తంసభ్యులలో మూడింట రెండు వంతులు) చేసినిర్ణయాన్నిబట్టి, ఈకార్యాలయం ఎక్కడ వుండేదీ నిర్ణయమవుతుంది.

భారతదేశం విషయమై బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి

విధానములో విశేష మార్పుండదు

లండన్ నవంబరు 28: "భారతదేశ పరిస్థితుల విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారు ఒక ప్రకటన గావింతురని అనుకొనుచుండిరి ఈ ప్రకటన ఈవారంచేయబడదని, రాబోవువార ప్రారంభమున రెండు పార్లమెంటు సభలలోను గావింపబడునని రాజకీయవర్గములవారు తలచుచున్నారు" అని రాయిటరు రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటను తెలుపుచున్నాడు. "ఈ ప్రకటన ప్రభుత్వ కార్యవిధానములో గొప్ప మార్పులను తెచ్చిపెట్టునని యెవ్వరు అనుకొనుటలేదు. ఇదివరలో ప్రభుత్వమువారు ప్రకటించిన కార్యవిధానము నమలరించియే యుండును. ఇటీవల భారతదేశములో అల్లరులు జరుగుటచేత ఈ ప్రకటన చేయవలసివచ్చెనా యని కొందరూహించుచున్నారు. ఇందుకు సమాధానమేమనగా, యెట్టి సందర్భమునందైనను ఈ ప్రకటన చేయకయుండెడిదే. ఇట్టి ప్రకటన గావింపవలెనని మూడునెలలక్రితము లేబర్ ప్రభుత్వము భారతదేశ విషయమై తమ ప్రథమ ప్రకటన గావించియుండిన సమయమునన సంకల్పించియుండిరి. అల్లరుల్లో యిట్టి ప్రకటనము మరింత అవసరమయ్యెనని రాజకీయవర్గములవారు తలచుచున్నారు అని ఫ్రేజరు వైటను వ్రాయుచున్నాడు.

మద్రాస్ కొత్త గవర్నరు

లండను, నవంబరు 28: మద్రాసుకు కొత్త గవర్నరుగా లెఫ్టినెంటు జనరలు సర్ ఆర్చిబాల్డు ఎడ్వర్డు నైగారు నియమింపబడిరి. ప్రస్తుతము గవర్నరుగానున్న సర్ ఆర్థరు హోపుగారి స్థానే ఎడ్వర్డు నైగారు వస్తారు. వీరి వయస్సు 49 సం॥లు వీరు అయిర్లాండు ముఖ్యపట్టణమైన డబ్లిను నగరంలో జన్మించిరి. వారి తండ్రి సైన్యంలో నాన్ కమీషన్డు ఆఫీసరుగా పనిచేశారు. వీరుకూడా మొదటి ప్రపంచసంగ్రామ కాలంలో ఒక సంవత్సరమునకు పైగా సైన్యంలో పనిచేశారు. యుద్ధం పూర్తి అయిన పిమ్మట సైన్యంలోనే స్థిరంగా పనిచేయుటకు నిశ్చయించుకున్నారు. తిరిగి యుద్ధం ఆరంభమైనప్పుడు తిరిగి సైన్యంలో చేరారు. యుద్ధకార్యాలయంలో వీరికి మేజరుజనరలు హోదా యివ్వబడెను. 1941 సం॥లులో సైనికకార్యాలయంలో సైకిచీఫ్‌గా నియమింపబడిరి. సైనికశాఖలో పనిచేస్తూయుండెనాడే బారిస్టరు పరీక్షకు చదివి బారిస్టరు అయినారు. వీరి భార్య జనరలు సర్ హారినాక్సుగారి కుమార్తె.

ఒకటి రెండు రోజులలో తుపాను రావచ్చు

బొంబాయి, నవంబరు 28. మదరాసు ఆగ్నేయమున సుమారు 500 మైళ్లలో దక్షిణ బంగాళా అఖాతమున బహుశా ఒకటి రెండు రోజులలో తుపాను సంభవించే అవకాశమున్నట్లు బొంబాయిలో వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. ఈశాన్యపవన వాయువు దక్షిణ బంగాళా అఖాతమున బలముగా నున్నదనీ, దాని మూలాన ఒకటి రెండు రోజులలో నాయుండుమైనా లేదా తుపానుయైనా ఏర్పడవచ్చునని ఆ నిపుణుడు చెప్పాడు.

మదరాసు - ఒరిస్సా సరిహద్దు

మదరాసు, నవంబరు 29: సర్. బి. ఎన్. రావుగారి నివేదిక ననుసరించి, గవర్నరుజనరలు నిర్ణయమొసంగిరి. "ఒరిస్సా ఆర్డరు ఇన్ కౌన్సిలుకి సంబంధించినంతవరకు జయపురం ఇంపార్టబులు ఎస్టేటు సరిహద్దు, తిగవురుచ్చిన ప్రాంతంలో మాచ్ ఖండు నదీ గర్భమునందు గలదు. అనగా నదీతీరములలో నొకటి ఒరిస్సాలోను రెండవది మదరాసులోనుండును" అని ఆ తీర్పులో గలదు.

మాచ్‌ఖండు ప్రాజక్టు నిర్మాణం విషయమున నదీ జలపాతమును విద్యుచ్ఛక్తి తయారుచేయుటకు ప్రాజక్టు మదరాసు ప్రభుత్వంవారు నిర్మింపదలచిరి. ఒరిస్సా ప్రభుత్వంవారు ఆక్షేపించిరి. నది అవతల తీరంగూడా మదరాసులోనిదేయని సందేహం గలిగి గత జనవరిలో మదరాసు ప్రభుత్వం వారు ఇండియా ప్రభుత్వంవారికి సూచింపగా వారు సర్ బి. ఎన్. రావుగారిని విచారణ యనియమించిరి. వారు స్థానికులు జరిపిన విచారణచేసి నివేదిక పంపిరి. దాని ఫలితంగా పై నిర్ణయం జరిగెను.

స్థల నిర్ణయం జరిగినందున యిక మదరాసు ప్రభుత్వంవారు ప్రాజక్టు పని త్వరగ జరిపింపదలచినియు, ఒరిస్సా ప్రభుత్వంవారితో గూడి చర్చించుకొన్న ఒప్పందికనుసారముగా యిరువురు కటకంనుండి వాస్తవానికై ఎగువ చూస్తున్నారనియు, అధికారవర్గములందు విచారింపగ తెలిసెను.

బాంబే సిల్కు మిల్సు లిమిటెడ్.

ప్రాస్పెక్టస్ గురించిన ప్రకటన పెక్కు వార్తాపత్రికలలో చందాలజాబితా తెరచిన తేదీకంటె చాలా ఆలస్యముగా ప్రచురింపబడియున్నందున, అండర్ రైటర్లయొక్కయు అనేకమంది పెట్టుబడిదారులయొక్కయు కోరికపై చందాలజాబితా ముగింపుతేది 1945 సం॥ డిసెంబరు 15-వ తేదివరకు హెచ్చింపబడియున్నది.

సిల్‌కార్డ్

(కాగితం, బట్ట, ఇంకా ఇతరములతో సమ్మిళితమైనట్టిది)

చుట్టలుగా, గుండ్రముగా బెల్టులుగా లభించగలదు

వజ్రమువలె చెక్కు చెదరదు. పటిష్ఠమై, బిరుసుగలిగినది.

కాలిజోళ్ళు, తోలు పరిశ్రమలకు

ఇమిటేషన్ దంతం పనులకు—మెత్తని లోహపు వస్తువుల పనితనమునకు

కఠినమైన, లేదా, మృదువైన వస్తువులు

నిగనిగలాడునట్లు చేయుటకు అత్యంత ఉపయుక్తమైనట్టిది.

మేనేజింగ్ ఏజంట్లు:

మురుగప్ప అండ్ సన్సు

దక్షిణ ఇండియాకు సోల్‌సెల్లింగ్ ఏజంట్లు:

మార్షల్ సన్స్ అండ్ కో. (ఇండియా) లిమిటెడ్,

పోస్టుబాక్స్ నెం. 141, మెడ్రాస్.

అజాక్స్ లిమిటెడ్ వారి వస్తువు.

AK 14 TG

స్నేహం కొరకు ఉపాయము

ఆఫీసుపని చూచేటప్పుడు ప్రతిదినం రకరకాల మనుష్యులతో వ్యాపారం చెయ్యవలసి వస్తుంది. కొందరిని సంతృప్తి పరచడం సులువు మరి కొందరిని సంతృప్తి పరచడం కష్టం. సంభాషణలలో ఒక్కొక్కసారి అకారణంగా సంభాషణ ఆగిపోతుంది. మీకు ఇది అనుభవమై వుంటాలి ఆసమయంలో చికాకు కలుగుతుంది. కాని, మాట్లాడడానికి కారణం కనిపించదు. అప్పుడు మెరుపులాగ ఆలోచన రట్టి, మీరు మీ యెదురుగావున్న కాలాదారునకు మీ ప్రియమైన వర్జీనియా నం. 10 సిగరెట్ యిస్తారు. వెంటనే మీ భావాలు పోతాయి. బిగపట్టినట్టు వుండే వాతావరణం మాయ మవుతుంది కలాసా పుట్టుకొస్తుంది. మర్యాదలో కూడిన ఈ పని ఆనంద దాయకమైన వ్యవహార సంబంధాలు కలిగించుటకు దానికి ఉపకరిస్తుంది

నంబర్ టెన్

వర్జీనియా

ఉత్తమమైన సిగరెట్

జేమ్స్ కారలటన్ లిమిటెడ్ లండన్.

NTK 152 TG

డా॥ పట్టాభిగారి జన్మదినోత్సవం

అఖిలభారత నాయకుల అభినందనములు

రూ॥ 11,622లు 65 లక్షలగజాల నూలు సమర్పించారు

(స్వకీయ విలేఖరి)

మచిలీపట్నం, నవంబరు 27: డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి 65వ జన్మదినోత్సవము మచిలీపట్నంలో అఖండ వైభవముగా జరుపబడెను. ఈ ఉత్సవ కార్యక్రమముకొరకై ప్రత్యేకంగా వేయబడిన పందిరిలో గొప్ప బహిరంగసభ నిన్న సాయంకాలము జరుపబడెను. రమారమి 10 వేలమంది సభకువచ్చారు. శ్రీ కొండా వెంకటప్పయ్యగారు సభాధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లాలోని అనేక ప్రాంతాలనుండి ప్రజలు యీ సభకు వచ్చారు. దైవప్రార్థనలతో సభారంభమైనది. శ్రీమతి సరోజినీ నాయుడుగారు గౌ॥ వి యస్. శ్రీనివాస శాస్త్రిగారు, సర్ యస్. రాధాకృష్ణనుగారు, బాబు భగవాన్దాసుగారు, శ్రీమతి రుక్మిణీ లక్ష్మీపతిగారు, బులుసు సాంబమూర్తిగారు, సి. రాజగోపాలాచారిగారు, మౌలానా అబుల్‌కలాం ఆజాదుగారు, శరచ్చంద్ర బోసుగారు, భూలాభాయి దేశాయిగారు, సర్ సి. పి. రామస్వామయ్యరుగారు, టి. ప్రకాశంగారు, హరికృష్ణ మెహతాబుగారు, శంకరరావు దేవుగారు మున్నగు ప్రముఖులు అభినందన ఆశీర్వాద సందేశములను పంపిరి. ఆవిసభలో చదువబడెను. రాష్ట్రకాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్, తాలూకా కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ కమిటీల తరఫును రైతులు, విద్యార్థులు, యువకులు, మహిళాసంఘ ప్రతినిధులు డా॥ పట్టాభిగారికి పూలమాలలు సమర్పించారు. కాంగ్రెస్ సంస్థలేగాక, వర్తక సంఘముల ప్రతినిధులు, హిందీప్రచార సంఘము, చర్మాసంఘము, పత్రికారచయితల సంఘము తరఫును పూలమాలలు సమర్పింపబడెను. తూర్పు కృష్ణా కాంగ్రెస్ ప్రెసిడెంటను వల్లభనేని రామబ్రహ్మంగారు 65 లక్షల గజముల గుడ్డగా నూలును సమర్పించారు. కృష్ణాజిల్లా కాంగ్రెస్ భవనమును "పట్టాభిభవనం" అనే పేరుతో నిర్మించుటకొరకై రూ॥ 11,622 లు సమర్పించారు. ఇంకా రూ॥ 2,000 లున్నూ కొంత మేరా సామానున్నూ కాంగ్రెస్ భవనమునకై వాగ్దానము చేయబడెను. ఖాది వస్త్రములు కూడా సమర్పింపబడెను.

గృహపరిశ్రమను ఆదరించి, కాగితాలు చేయుట తివాసీలు నేయుట చేమగ్గముల నేత మున్నగునవి ప్రత్యేక ప్రదర్శనముగా యేర్పాటుచేయబడెను. జాతీయ గీతములు పాడబడెను. జన్మదినోత్సవముకై ప్రత్యేకంగా రచింపబడిన పద్యములు చదువబడెను. ఆహ్వాన సంఘాధ్యక్షులైన కే. పి. మల్లికార్జునుడుగారు అభినందన సందేశములను చదివిరి.

వెంకటప్పయ్యగారి ఉపన్యాసం

సభాధ్యక్షత వహించిన దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు ఉపన్యసిస్తూ యిలా చెప్పారు: డా॥ పట్టాభిగారు బాల్యదశలోను చాలా ఉత్సాహాతిశయములు గలవారు. ఆంధ్రజాతీయ కళాకారుల మూలపురుషులనదగిన వారిలో పట్టాభిగారొకరు. అవి బెంగాలు విభజన రోజులు అవి వందేమాతరం రోజులు చాలా మంచి గాబరేగల వైద్యవృత్తిని విరమించారు. జాతీయోద్యమంలోను ఆంధ్రోద్యమంలోను అడుగు పెట్టారు. జన్మగూడు అనే పత్రికను చాలాకాలం నిర్వహించారు. గాంధీ ఉద్యమంలో ప్రవేశించారు. వీరు రాజకీయ రంగంలోనే కాదు సంఘ సంస్కారంలోను, ఆర్థిక వ్యవహార సంస్థలలోను చాలా శ్రద్ధాశక్తులతో కృషిచేశారు. డా॥ పట్టాభిగారి చరిత్రయే ఆంధ్రదేశచరిత్ర. అట్టి డా॥ పట్టాభిగారు దీర్ఘాయుష్మంతులై వర్ధిల్లవలెనని భగవంతుని ప్రార్థించుచున్నాను.

డా॥ పట్టాభిగారి ఉపన్యాసం

సభలో కరతాళధ్వనులు మిన్నుముట్టుచుండగా డా॥ పట్టాభిగారు లేచి యిలా ఉపన్యసించారు.

ఈసభలో నన్ను వాయెదుట ముఖస్తోత్రాలు చేశారు. ఈ ముఖస్తోత్రాలకు నేనిస్తాను జవాబు చెప్పాలి. ఇది నాకు చాలా చిక్కయినవిషయం. చాలామంది నన్ను ఆశీర్వదిస్తూ సందేశాలు పంపించారు. అనేకసంస్థలు నాకు పూలమాలలు సమర్పించాయి. ఈ గౌరవమంతా నాకు యెదురుకు చేశారంటే, పురుషోత్తముడైన గాంధిమహాత్ముని మహిమాతిశయంవల్లనే.

దేశంలో జాతీయోద్యమం కలిగింది. ఒక ఛిక్కాగబలం ఏర్పడింది. ఈ సూచనలు బాగా దేశంలో కన్పిస్తున్నాయి. కనుక దేశములోని ఛిద్రపడ్డ శక్తులన్నీ నాకు యెట్టిసందేహమున్నా లేక ఛిద్రపరిచినంతే. దొరలకు నష్టమంటే భయపడకండి భయమనేది ఎవనికిలేదో వానికి ఆపీసుపని చూచేటప్పుడు ప్రతిదినం రకరకాల మనుష్యులతో వ్యాపారం చెయ్యవలసి వస్తుంది. కొందరిని సంతృప్తి పరచడం సులువు మరి కొందరిని సంతృప్తి పరచడం కష్టం. సంభాషణలలో ఒక్కొక్కసారి అకారణంగా సంభాషణ ఆగిపోతుంది. మీకు ఇది అనుభవమై వుంటాలి ఆసమయంలో చికాకు కలుగుతుంది. కాని, మాట్లాడడానికి కారణం కనిపించదు. అప్పుడు మెరుపులాగ ఆలోచన రట్టి, మీరు మీ యెదురుగావున్న కాలాదారునకు మీ ప్రియమైన వర్జీనియా నం. 10 సిగరెట్ యిస్తారు. వెంటనే మీ భావాలు పోతాయి. బిగపట్టినట్టు వుండే వాతావరణం మాయ మవుతుంది కలాసా పుట్టుకొస్తుంది. మర్యాదలో కూడిన ఈ పని ఆనంద దాయకమైన వ్యవహార సంబంధాలు కలిగించుటకు దానికి ఉపకరిస్తుంది

సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించినట్లే. ఏ విధంగా మన దేశాన్ని మనము పోగొట్టుకున్నవారమనుకుమో యేవిధంగా మన దేశాన్ని మనము తిరిగి రాబట్టుకోగలమో ఇదివరకే విశదపరచియున్నాను. మన దేశంలో కాలేజీలు, శాసనసభలు కోర్టులు, ఇవన్నీ బ్రిటిషువారి ప్రభుత్వమును స్థిరంగా సాగించుటకు ఏర్పాటుచేయబడిన దుర్గములై యున్నవి దేశంలోని సామాన్యజనులలోనుండి ఆవిర్భవించిన ప్రజానాయకులు యీ బ్రిటిషు ప్రభుత్వ దుర్గములకు పటుకుబడి లేకుండా ప్రతిఘటింపకుండా చేశారు. అవిధంగా భారతదేశంలో బ్రిటిషువారికి గల గౌరవమును ఆధిక్యతను నిస్సారంచేసి బ్రిటిషు దొరలమెప్పుల ప్రజలకు ఏర్పడిన భయభ్రాంతులను చాలావరకు తొలగించారు కాని, యీరీతిగా నిస్సార మొనర్పబడిన యీ ప్రభుత్వసంస్థలస్థానే కొత్తపునర్నిర్మాణము జరుగుటకు జాతీయ ప్రభుత్వం పూనుకోవాలి. అట్టి జాతీయ ప్రభుత్వమేర్పడుటకొరకై జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే మీరు వోట్లు యిచ్చి తోడ్పడాలి. కాని ఏ బ్రిటిషు విద్యాసంస్థనుండి జనులు విద్యాధికులైనారో అట్టివారు నూతన జాతీయ నిర్మాణమునకు పూనుకొనుటకు వెనుకంజ వేస్తారు. స్వరాజ్యం వచ్చిన తర్వాత స్వరాజ్య శకటమును లాగుటకు ఇనుము కొత్తది వచ్చినప్పటికీ రైలుపెట్టె లన్నీ పాతవిగానే ఉంటాయి పాతపెట్టెలు ఊగిసలాడుతూనే ఉంటాయి. చక్రాలు తుప్పుపట్టి ఉంటాయి ఇంజనుకూడా పాతదైనట్లయితే ఇక రైలుబండి గమ్యస్థానం చేరుటకు చాలా దీర్ఘకాలం పట్టగలదు.

త్రోవలో విరిగి చెడిన మోటారుకారు వలె నేడు భారతదేశం ఉంది అప్పుడు మనదగ్గరనున్న కొలదిపనిముట్లతోనే దీని మరమ్మతు చేసుకోవాలి భారతదేశ రాజ్యాంగ విధానమును నిర్ణయించుటకు ప్రజా పరిషత్తు జరగాలి. అందుకొరకై న్నికలుజరగాలి.-ప్పుడు కొత్త జాతీయ ప్రభుత్వం యేర్పడుతుంది. అప్పుడు బ్రిటిషు గవర్నమెంటుకు జవాబుదారీ తొలగిపోతుంది బ్రిటిషు గవర్నమెంటు వారొక ఒప్పందపత్రం వ్రాసికొని తమ అధికారం మనకు ఒప్పజెప్పి వెళిపోవాలి అప్పుడు మన విద్యావిధానం మనము యేర్పాటు చేసుకోవాలి. సర్ జాన్ సార్జంటుగారు చెప్పినట్లుగా 25 ఏళ్లలో కాకుండా 10 ఏళ్ళ లోలోనే ప్రజలందరూ అక్షరాస్యులు కావాలి బి. ఏ. ప్యాసయినవాడు 100 మంది నిరక్షరులను, అక్షరాస్యులనుగాచేసే చదువు చెప్పి తర్వాతనే అతనికి బి. ఏ. పట్టా యిస్తాము.

ఇకనుంచీ ఆలోర్పు మనిజమైన న్యాయసలహా వ్యవహరిస్తాయి. న్యాయకారణం కలిగిన ఊళ్లోనే తగాదా విచారణ చేయబడి తీర్పు చెప్పబడును. కోర్టుకెళ్ళినవాడు, జుడగ్గాడినవాడు సమానమనే సామెత పోతుంది. అబద్ధపు సాక్ష్యాలు చెప్పుటకు అవకాశం ఉండదు. పెద్దపెద్ద భారీ పరిశ్రమలు నిర్వహించే వారికి తుందుపచ్చేకాలం చాలాకష్టకాలం వారికి యంత్రాలు సష్టయికావు. ఇంగ్లండ వద్ద మనకాలికి నెట్టివేయబడవలసిన లోకి మిత్తు చాలా నిల్వఉంది. కాని ఆమొత్తానికితగినయంత్రసామగ్రులు ఇంగ్లాండు దగ్గరలేవు. అమెరికా వద్ద యంత్రాలున్నాయి గాని, వారికడ్డ మనపైరంలేదు, మనకు పరపతిలేదు. అందువల్ల దేశంలో యికముందు చిన్న చిన్న పరిశ్రమలే సాగుతూఉంటాయి కాని కొత్తగా పెద్దపరిశ్రమలు ఏర్పడవు గ్రామాలకు మనం వెళ్లాలి గాని, గ్రామాలు మనవద్దకురావు. ఇప్పుడు రయిల్వేలు ప్రభుత్వమువారి సొత్తుఅయినవి ఏ రయిలులో చూచినా ప్రజలు తమప్రాతిపదిక మార్కులనుగూర్చి మాట్లాడుతున్నారు. మనకిప్పుడు కావలిసినదంటే అర్థశాస్త్రవేత్తలు కావాలి.

అంతట ఆహ్వానసంఘాధ్యక్షుడు కృతజ్ఞతాభివందనములు సమర్పించారు

గృహపరిశ్రమల ప్రదర్శనంలో ప్రశస్తమైనవాటికి దేశభక్త కొండవెంకటప్పయ్యగారు బహుమతులు పంచిపెట్టారు. అంతటితో సభముగిసెను.

గుంటూరు

పురపాలక సంఘ పుస్తక భాండాగారపు భవనంలో ఈ 26 న ఉన్నవ లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను సభ జరిగింది. అధ్యక్షులు పట్టాభిగారి జాతీయ సేవను గూర్చి చెప్పారు. వి. వి. పున్నయ్యశాస్త్రిగారు పొగల తరఫున పట్టాభిగారికి అభినందనాలు తెలిపినారు. వారికి దీర్ఘాయుస్సు నిస్తూ పరమేశ్వరుడు జాతీయ సేవ చేయడానికి సర్వశక్తులనూ ఇవ్వాలని కోరారు.

డాక్టర్ పట్టాభి

(కవిల చినవెంకటరావు)

ఏ యితిహాసో, అసలుచేరో, మరి ముద్దుచేరో కొప్పగానే ఫలానివారని దేశమంతటా తెలిసేటంత, ప్రసిద్ధిగలవా రెందరున్నారు మనలో?

గాంధీ, పటేలు, నెహ్రూ, పట్టాభి .....రాజకీయ రంగంలో రాటు దేరిన డాక్టర్లు బహు స్వల్ప సంఖ్య. తెలుగువాళ్లమాట చెప్పనక్కరలేదు. వాళ్లలోనూ, వీళ్లలోనూ మేటి పట్టాభి. కేవలం మేధాశక్తితోపట్టాభితో ఉద్దికాగలవాళ్లు హిందూదేశం మొత్తంమీద ఎందరో లేరు. వ్రాతకోతలలోనూ, వాక్సామర్థ్యంలోనూ, వాదప్రతివాదాలలోనూ, ఆయనను మించిన వాళ్లు లేనేలేరు. దేశసేవలో, స్వార్థత్యాగంలో ఆయన వృద్ధుడైనాడు.

ఇన్ని ఉన్నా ఈ లోగహిందూస్థానం ఆయనను పైకిరానివ్వకుండా త్రొక్కిపెట్టింది. నెహ్రూ, బోసులు రాష్ట్రపతులయేనాటికి వాళ్ల వయస్సెంత?

కాని, ఆగాడపే పట్టరు పట్టాభి. గాంధీభక్తుడై కార్యం నెరవేరగస్తాడేగాని పదవులపై ఆశలేనేలేదు ఆయనకు. తెలుసు వాళ్లకు భక్తిపదిరితే అంతేకదా! స్వార్థమన్నమాటే ఉండదు.

తెలుసు తెలివికీ, తెలుసు లేటుకీ, తెలుసు చురుకుకీ, తెలుసు నెరుకుకీ, తెలుసు భక్తికీ, తెలుసు పొలుపుకీ, తెలుసు పొగరుకీ—అన్నింటికీ మొనగాడు పట్టాభి.

తెలుసునాటికి కిరీటంలేని రాజు పట్టాభి .....బ్రాహ్మణులకి రాజ్యమేమిటి? బ్రాహ్మణులకి మొదటినుంచే మంత్రిత్వమే. అందులోనూ, నియోగులకి వంశానుక్రమణం.

గుంటూరులోను గోపాలస్వామి కరుణవల్ల తెలుగుతల్లి కడుపు చలువవల్ల మా పట్టాభికి ఇటువంటి పుట్టినరోజులు వేయి రావాలి. పెద్దలు పెట్టినపేరు సార్థకమయి అచిరకాలంలోనే పట్టాభికోరికం సిద్ధించాలి.

బెజవాడ

రామమోహన లైబ్రరీలో తిలక్, గాంధీ నాయకులు కాంగ్రెసు కమిటీల యూజమాన్యాన సి. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను సభ జరిగింది. మల్లెల శ్రీరామమూర్తిగారు పట్టాభిగారి జీవితాదర్శాలను కార్యదీక్షనూ చెప్పారు. వంకసూరి శాస్త్రి, బసవరాజు రంగశాయి, డి. వి. నరసిహారావుగార్లు మాట్లాడారు. పలువురు ఖాదీనూలును సమర్పించారు.

పాలకొల్లు

కోలవెన్ను రామకోటేశ్వరరావుగారి అధ్యక్షతన సభజరిగింది. కొడుకువాకిట సంహం, కడ్లపట్ల గంగరాజు, పోదూరి పేర్రాజు, కలిపింటి నారాయణరావుగార్లు పట్టాభిగారి ప్రతిభాశక్తినీ జీవిత విశేషాలనూ చెప్పారు,

ఈడుపుగల్లు

కర్థంపాటి వెంకటరత్నంగారి అధ్యక్షతన సభజరిగింది. కొత్తపల్లి వెంకటేశ్వరరావు, చలసాని ప్రభాకరరావుగార్లు పట్టాభిగారి జీవిత విశేషాలను గూర్చి మాట్లాడారు.

మోపిదేవి

పసుమర్తి యజ్ఞనారాయణశాస్త్రిగారి అధ్యక్షతను సభజరిగింది. చిరువోలు గుర్రాప్రసాదరావుగారు పట్టాభిగారిని గురించి మాట్లాడారు.

పెద్దాపురం

ఊరేగింపు జరిగింది. డాక్టర్ వి. తిరువెంగళాచారిగారి అధ్యక్షతనుసభజరిగింది.

గుడ్లవల్లేరు

పట్టాభిగారి జన్మదినోత్సవం ఈ 26 న జరిగింది. జాతీయగీతాలతో పెద్ద ఊరేగింపు జరిగింది పొట్లూరి సూర్యనారాయణగారు జాతీయపతాకం ప్రదర్శించారు. చాపరాల సుబ్బారావుగారూ, పొట్లూరి సూర్యనారాయణగారూ పట్టాభిగారి జీవిత చరిత్రను చెప్పారు.

బియ్యంకరువు

మచిలీపట్నం, నవంబరు 27: బియ్యం కరువు నానాటికి హెచ్చుతూంది. మైసూరు రాష్ట్రానికి పోయిన్నబియ్యం యింకా పోతూనేఉన్నది పట్టణంలో యిదే అదను అని నూకాలమ్మ కలిసిన బియ్యం రూపాయికి 2 శేర్లు, 2-1/16 శేర్లు అమ్మబడుతున్నది.

భూరి విరాళం

హిందూపురం, నవంబరు 24 కోళాలు గురువప్ప, బసమ్మగారలు ఇక్కడి పేదవైన విద్యార్థి వసతి గృహనిర్మాణానికి 3 ఎకరాల భూమినీ, రూపాయలందు 65 వేల రూపాయలను దానంచేశారు. సిద్ధగంగా క్షేత్రాధిపతులు శ్రీ శివకుమార స్వామి గారు విద్యార్థి వసతిగృహానికి శంకుస్థాపన చేశారు.

రు. 10,000 ఉచిత బహుమతులు



అంతా సరియైన యెంట్రీలు పంపువారికి యివ్వబడును

ప్రవేశరుసుము లేదు.

ఇందులో 9 గదులు కలవు.

ప్రతి వరుసగానూ గాని డయాగ్నల్సుగానూ గాని యెటుకూడిన మొత్తము 15 వచ్చేటట్లు ఖాళీగదుల్లో అంకెలు వుంచండి.

2		
	5	
		8

షరతులు:-(2) సాదాకాగితంమీద యెన్ని యెంట్రీలైనా పంపవచ్చు (3) యెంట్రీ రుసుము లేదు (4) బహుమతుల జాబితాయున్నూ పూర్తివివరములున్ను మీ సొల్యూషనులు చేరిన వెంటనే పంపబడును (5) సొల్యూషనులతో మీపేరు, పూర్తి అడ్రసు యింగ్లీషులో కలిగి, స్టాంపు అంటించిన కవరు పంపవలెను (6) మేనేజరు తీర్పు అంతిమము. జాబులు యింగ్లీషులోనే వ్రాయవలెను.

5 (2×150)

Manager:— UNITED SALES SERVICE,
HALQA No. 47, LAHORE.

Allenburys

FOODS FOR INFANTS

ఇపుడు దొరకును

బిడ్డలకు అలెంబరీస్ ఆహారములు, మిత్రప్రయాణములలో యిపుడు దొరకును. సప్లయిలు క్రమముతప్పకుండా వచ్చుచుండును. కావున వెంటనే అవసరమైనంతవరకే కొనండి. మీకు సప్లయిలు దొరకుటకష్టమయితే మాకు వ్రాయుడు. మీ బిడ్డకు నేడే అలెంబరీస్ ఆహారములు యివ్వ మొదలుపెట్టి అతని జీవితమునకు మంచి ప్రారంభ మొసంగుడు.

ALLEN & HANBURYS LTD., CURVE BUILDINGS, CALCUTTA
Incorporated in England

THE ALLURING fragrance MEN LOVE

పురుషులు ప్రేమించు మనోహర పరిమళం

మిన్ను వంటకట్టకొని రోజంతా మీ చుట్టూ వ్యాపించి యుండే మనోహరమైన పరిమళ తరంగములలో తేలి తూడుదు. మల్లె, గా మినీ మనోజ్ఞతకు దివ్యసారము. అది ముఖమండలము నందు నవ్వు నెన్నెలలు కాయించి పుష్పమును స్వప్నములలో తేటాడు చుండును.

PERFUMED JASMINE Soap

బాంబే సోప్ ఫ్యాక్టరీ, బొంబాయి 3

ఏజంట్లు: దారా పి. మూస్, 43, బండరు రోడ్, బొంబాయి.

ప్రతి తల్లియును ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటరు యొక్కశ్రేష్ఠమైన గుణమునుఎరుగుదురు అది బిడ్డలను కాపాడుచున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

"పాములో పోరాడు" గుర్తుగలిగి అద్భుత ఫలితాన్నిచ్చేవారు. కాల్చిలేదు బిడ్డలు దీని బాగా సమర్థించగలరు.

I-WW108-111 TEL W. WOODWARD LTD. LONDON ENG AND

సేల్సు ఏజెంటు: 178-2, బ్రాడ్వే, పి.టి.మద్రాస్

కుష్ఠు. బొల్లి
వగైరా మహమ్మదీయ. వేగ. నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాబిలాగు ఉనికిమి, జి. సి. రెడ్డి. ప్రొప్రయిటరు. బి. రెడ్డిఅండ్ కో. (రిజిస్టరు) గోపాలపురం. కాకినాడ గోదావరి జిల్లా

టౌనహాలు ప్రారంభోత్సవం

చీరాల, నవంబరు 24: పూటుకూరి కోటయ్య శ్రేష్ఠి మెమోరియల్ టౌన్ హాలును నిన్న పూటుకూరి నాయయ్య శ్రేష్ఠిగారు ప్రారంభోత్సవం చేశారు. వేదికపై, వారికధికారి, తేసం జరిగినవి.

వార్తావళి

పాలకొల్లి వెంకటేశ్వర్లుగారు జగ్గయ్యపేటలో ఈ 26న కాంగ్రెసు ఆఫీసు ప్రారంభించేశారు.

* * *

నిడదవోలులోని యువజనకాంగ్రెసు సంఘానికి షేక్ నాగూరు సాహెబ్ గారు అధ్యక్షులుగా, దేవులపల్లి సత్యనారాయణ మూర్తిగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు ఈ 23న జరిగినవి.

* * *

తెనాలితాలూకా పాతరెడ్డిపాలెం గ్రామకాంగ్రెస్‌కు బుచ్చుల పరదేశియ్యగారు అధ్యక్షులుగా, నరిశెట్టి రాజయ్యగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

* * *

కైకలూరుతాలూకా కాంగ్రెస్ కమిటీకి బాబ్బా నరసయ్యగారు అధ్యక్షులుగా, చిన్నకోట వెంకటేశ్వర్లుగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

* * *

హిందూపురంలోని మహిళా సంఘం నూతన భవనానికి శ్రీమతి నారాయణమ్మగారు ప్రారంభోత్సవం చేశారు.

* * *

హిందూపురంలో ఈ 17 నుంచి 22 దాకా వీరశైవమఠపు శివపుమారస్వామిగారు సభలుచేసి మానవ సేవాధర్మాన్ని గూర్చి ఉపన్యాసాలు చేశారు.

* * *

మోటిలోని ఈ 24 న వద్దిపర్తి రాజారావుగారి అధ్యక్షతను వాగ్వర్ధినీ సమాజ సమావేశం జరిగింది. గోపరాజు సుందరరావుగారు పాకిస్థాన్ గురించి ప్రసంగించారు.

* * *

బందరులోని తూర్పు కృష్ణా ఆంధ్ర సభ కార్యాస్థానంలో తేలుమల్ల రామచంద్రరావుగారి అధ్యక్షతన పై సభ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. తేలుమల్ల రామచంద్రరావుగారు అధ్యక్షులుగా, ముక్తేవి శ్రీరంగాచారిగారు ప్రధానకార్యదర్శిగా ఎన్నికయినారు.

* * *

అన్నవరంలో ఈ 20 న నూతలపాటి రత్నయ్యగారి అధ్యక్షతన విశ్వబ్రాహ్మణ సభవారు సభజరిపారు. శిల్పి పరిశోధన శాలను ఉదకమండలంనుంచి ఢిల్లీకిమార్చక మద్రాసులోనే ఉంచాలని సర్కారువారిని కోరారు.

* * *

ఎం. వి. శాస్త్రిగారి అధ్యక్షతను కాకినాడలో ఈ 25 న రా. జే. పార్టీ సభచేశారు. జి. ఎన్. హరిగారు, అధ్యక్షులూ తమ పార్టీని గురించి చెప్పారు.

* * *

నంద్యాల తా. కోడూరులో చిట్టిబొట్ల ఈశ్వరశర్మగారు తమ కుమారుని కేశఖండన సందర్భంలో క్షుపాను బాధితుల సహాయార్థం రు 116 లు. ఆ. హిం. భోజ నిధికి రు 25 లు విరాళం యిచ్చారు.

* * *

కృష్ణాజిల్లా దివ్యజ్ఞాన మహాసభ. ఈ 25 న బెజవాడలో పోలూరి కామేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది పుచ్చా వెంకట్రామయ్యగారు మున్నగువారు మాట్లాడారు.

* * *

ఖరగ్‌పూరులో బడియా సన్యాసిగారి అధ్యక్షతను హరిజన గానసభ జరిగింది మద్దెల లక్ష్మీనారాయణదాసుగారు సభ్యులను ఆనందపరిచారు.

* * *

పునాదిపాడులో స్కూలు ఫైనలు విద్యార్థినీ విద్యార్థులు, డాక్టర్ కె. సోమయాజులుగారి అధ్యక్షతను ఈ 23 న సమావేశం అయినారు, యంత్రపరిశ్రమలు చేత పరిశ్రమలపై చర్చించారు.

* * *

చిలకలూరిపేటలో సారస్వత సమాజం వారు ఈ 23 న శ్రీహరిరావుగారి అధ్యక్షతను సమావేశమైనారు. జాస్తి వెంకటనరసయ్యగారు విద్యార్థినీ విద్యార్థులు జాతీయతను అలవరచుకోవాలి గ్రామసేవచేయాలని చెప్పారు.

* * *

గుంటూరులో ఈ 18 న ఆంధ్ర వైద్యమండలి స్థాయి సంఘ సమావేశం డి. రంగాచార్యులుగారి అధ్యక్షతను జరిగింది ఆయుర్వేద వైద్యులెల్లరూ కాంగ్రెసు సభ్యులుగా చేరాలని తీర్మానించారు.

* * *

నాగంపల్లిలోని కవిరాజాశ్రమంలో ఈ 22 న ఆశ్రమ విద్యార్థి సంచిక ప్రారంభోత్సవం జరిగింది. గోరంట్ల రాఘవరావుగారు మున్నగువారు మాట్లాడారు.

* * *

రాజమండ్రిలో ఈ 24 న నటరాజ జయంతి ఉత్సవాలు నర్తనశాలవారి యాజమాన్యాన జరిగినవి. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు

* * *

ఆంధ్ర విద్యార్థి కాంగ్రెసునాయకులు భూపతిరాజు కోటీశ్వరరావు ఎన్. బి. ఎస్. ప్రసాద్, ఈడుపుగంటి శివమూర్తిగారలు రాజమండ్రిలో చిలుకూరి వెంకటరావుగారు నడుపుతున్న గౌతమీ వ్యాయామ కళాశాలను సందర్శించారు.

శ్రీట. ప్రకాశంపంతులుగారు

విశాఖలో ఎన్నికల ప్రచారం

విశాఖపట్నం, నవంబరు 26: శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు ఎన్నికల ప్రచారం నిమిత్తమై విశాఖపట్నంజిల్లాలో పర్యటించి చేయుటానికి పెయింటులో యిక్కడికి వచ్చారు. విశాఖపట్నం జిల్లా లోకల్ సంఘంవారు సేమనల్ రెస్టారెంటులో వారికి స్వాగతమిచ్చారు. సంఘకార్యదర్శి శ్రీ పి. టి. వైద్యనాథం శ్రీ ప్రకాశం శ్రీ విశ్వనాథంగార్లకు పూలదండలు వేసి స్వాగత పత్రము సమర్పించారు. శ్రీ పి. ఇ. విశ్వనాథయ్యగారు, శ్రీ యం. పి. రామకృష్ణన్ గారు నుపాను బాధితుల సహాయార్థికి రూ 116 శ్రీ వి. ఆర్. నేను మూడవన్, శ్రీ సి. యస్. రామయ్యగార్లు కాంగ్రెసు ఎన్నికప్రచారానికి గాను రూ 116 సంఘంతరపున యిచ్చారు

కలకత్తా బొంబాయి కాల్వలపూచి నిరసనము తెలుపుటకును ఆ కాల్వలలో చనిపోయిన విద్యార్థులు స్మారకముగను ఆంధ్ర మెడికల్ కాలేజి విద్యార్థులు యీనాళ్ళ కాలేజికి జెండా వారతాశంచేశారు.

ప్రొఫెసర్ రంగాగారు గత 24 వ తేదీని టవును విద్యార్థుల కాంగ్రెసుగూడ మాన్యమున విశాఖపట్నం విద్యార్థులంతా లో బాబాజీ గట్టమీద ఉపన్యసిస్తూ ప్రతి భారతీయుడు కాంగ్రెసులో ఏలా తప్పక సభ్యుడుగా చేరాలనే విషయము, విద్యార్థులుచేయవలసినసేవ వివరించారు.(స్వ.వి.)

మంగళగిరిలోని చేనేత విద్యాలయంలో ఈ 24 న ప్రగడ కోటయ్యగారు చేనేత-మిల్లుల విషయసేకరణ సంఘంవారి ప్రశ్నోత్తరాలపై మాట్లాడారు. దామెర్ల రమాకాంతరావుగారు భారతచేనేత పరిశ్రమ చరిత్రలోని ముఖ్య ఘట్టాలనుగూర్చి చెప్పారు. పాకూరి నాగభూషణంగారు గ్రంథాలయమును గూర్చి చెప్పారు.

* * *

ఉప్పలపాడులో కారంచేటి విశ్వనాథంగారి అధ్యక్షతను గ్రామ కాంగ్రెసువారు సమావేశమైనారు. బొగ్గవరపు పెద అమ్మయ్యగారు అధ్యక్షులుగా, మసుపల్లి వెంకటసుబ్బయ్యగారు కార్యదర్శిగా కార్యవర్గమును ఎన్నుకొన్నారు.

* * *

బొంబాయిలోని ఆంధ్ర యువజన సంఘం ప్రథమ వార్షికోత్సవం జరిగింది.

* * *

రేపల్లెలో ఈ 23 న విద్యార్థి సంఘ కార్యకర్తల సమావేశం జరిగింది. ఎన్. వి. నరసయ్యగారు రాబోయే ఎన్నికలలో విద్యార్థుల కర్తవ్యాన్ని గూర్చి మాట్లాడారు.

* * *

అమలాపురంలో విద్యార్థి కాంగ్రెస్ సర్వ సమావేశం ఈ 23 న జరిగింది కలిదిండి సత్యనారాయణరాజుగారు అధ్యక్షులుగా, తల్లావ్వేరుల సత్యనారాయణమూర్తిగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

* * *

అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి దినకర్ సాక్రికర్ గారు తమ ఆంధ్ర సంచారమును జనవరికి వాయిదా వేశారు.

* * *

సూదూరులో ఈ 25 వ జి. వి. చలపతిరావుగారి అధ్యక్షతను యువజన కాంగ్రెసు స్థాపింపబడింది. వాకాటి వెంకటరమణారెడ్డిగారు అధ్యక్షులుగా, టి. వి. రామ సుబ్బయ్యగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

* * *

పేరాలలో ఉచిత హిందీ పాఠశాల ప్రారంభం సందర్భంలో చేబ్రోలు సుబ్బారావుగారి అధ్యక్షతను సభజరిగింది, గోలిమల్లి కొర్జునుడుగారు మున్నగువారు ఏకభాష అవసరాన్ని గూర్చి మాట్లాడారు.

* * *

సంటూరులో బట్టల వర్తకసంఘం, చిల్లర వస్త్ర వ్యాపారుల సంఘాలవారు జనాబ్ మహమ్మద్ అసు నద్దీన్ సాహెబుగారికి తేనీటి విందుచేశారు.

* * *

విజయనగరంలోని విశ్వబ్రాహ్మణసంఘంవారు ఈ 21 న పొన్నాడ సూర్యనారాయణాచారిగారి అధ్యక్షతను సమావేశమైనారు, అండలూరి ఏకాంబరాచారిగారికి కాశీ రామమూర్తి ఆచారిగారు బంగారు సింహవలయాలను బహూకరించారు.

* * *

ఏలూరులో పుత్సల సత్యనారాయణగారి అధ్యక్షతను ఈ 20, 21 లలో ప. గో. జిల్లా చేనేత పారిశ్రామిక మహాసభ జరిగింది, కస్తూరి కుటుంబరావుగారు సభను ప్రారంభించారు.

* * *

బాసిన పెదఅప్పన్నగారు అధ్యక్షులుగా, నడిపెట్ల గంగరాజుగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

* * *

నర్సాపురం, రాయపేట బ్రాంచి కోఆపరేటివ్ స్టోర్స్ లెక్కలు తణిఖీచేయగా, రు 1300 లు తేడా కనిపించింది. అధికారులు పోలీసు కు తెలియపరిచారు, దర్యాప్తు చేయబడుతున్నది.

తరుణాన్ని జారవిడువక కాంగ్రెసు సభ్యులుగా చేరండి

కొన్నిగాట్టు బీడీల పారిశ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శి ప్రగడ కోటయ్యగారు మంగళగిరినుంచి ఈ ప్రకటన చేస్తున్నారు. 1945 డిసెంబరు 15 వ తేదీవరకూ కాంగ్రెసు సభ్యత్వపు గడువును పొడిగిస్తూ కాంగ్రెసు అధ్యక్షులు చేసిన ప్రకటన చేసేసి పారిశ్రామికులు సంతృప్తిపడగలిగిన విషయము. ఈ తరుణాన్ని జారవిడువక చేనేత పారిశ్రామికులందరూ కాంగ్రెసు సభ్యులుగా చేరాలి అని నా ప్రార్థన

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 29

వేరుసెనగ: (531 పౌ. బా. 1-కి ఉత్కృష్ట గిడ్డంగులు) శ్రేష్ఠరకం మెడినపల్లి డిలివరీ ఆప్షనుపై 73-12-0 74 0 0 పేరుసెనగనూనె (ఇంగ్లీషు బాండి 500 పౌను గంటి) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (పేల్చ్‌లాక్సుతో సహా) రు. 180 0 0 కొబ్బరి నూనె 38 పౌనుగల డబ్బా 1-కి కొబ్బరి కాయలు (ఏలేశ్వరకం) 1100 కి 130-0-0 150-0-0. రెండోరకం కొరదాచేరి 95-0-0 105-0-0: అవాలము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంటి 195-0-0 నత్కెర: కొప్పరు 50-14 10. 51-9-4.

బంగారు: పెండి. ఏప్రిల్ మధ్యాహ్నం 1 గంటకు. నవరసు 1-కి (పెద్దరకం) 58 0 0 పెద్ద బంగారు తులం 84 0 0 పీతవెండి తులము 100-కి (రెడ) 136 0 0 తులం పెండి 1-6 0

నోటీసు

బెంగాల్ నాగపూర్ రెల్వే.

ఇందువల్ల యావన్మందికి తెలియజేయునదేమనగా: 1945-వ సం॥ డిసెంబరు 1-వ తేదినుండి హౌరా - డోంగర్గర్ మధ్య నెం. 2 అప్, నెం. 1 డౌన్ కలకత్తా - బొంబాయి మెయిల్ ట్రైయినులలో డైనింగుకార్ యేర్పాటు చేయబడును.

2. అదే తేదినుండి, ఇవుడు హౌరా - వాల్తేరు మధ్య నెం. 4 అప్, నెం. 3 డౌన్ మద్రాసు మెయిలు ట్రైయినులలో డైనింగుకార్ యేర్పాటు చేయబడిన తరువాత విజయనగరమునకు మాత్రమే యేర్పాటు చేయబడును.

3. అప్ కలకత్తా - మద్రాసు మెయిలులోని ప్రయాణీకులు వాల్తేరువద్ద భోజనము చేయదలచినయెడల ట్రైయిన్ గార్డుకు ముందుగా తెలిపి, వాల్తేరువద్ద భోజనము చేయవచ్చును.

ట్రాన్సుపోర్టేషన్ మేనేజరు

లివరు వ్యాధి ముదిరిన సమయంలోకూడా పిల్ల ప్రాణాన్ని కాపాడవచ్చును
తెలియకనో అశ్రద్ధవలననోలేక సరియైన చికిత్స లేకనో పిల్ల దుస్థితి చెందటంతోపాటు లివరుగట్టిపడటం. లివరు ప్రదేశంలోనొప్పి. ఉష్ణోగ్రత, పసికిర్లు (ఇందువలన మూత్రము, కళ్లు, చర్మము పసుపుపచ్చగా వుండును), పొత్తికడుపులో నీరుచేరటం. పొత్తికడుపు పెద్దదికావటం, పొత్తికడుపు సరాలు దిట్టటం, కాళ్లు చేతులు, ముఖం వాచటం, ఈ మొదలైన లక్షణాలు కలుగుతున్నప్పుడు ఛయపడరాదు ఈ పరిస్థితుల్లోకూడా సరియైన శ్రద్ధతీసుకుని జబ్బువారి లివర్‌క్యూర్ "కాంప్లీటెడ్" వాడినట్లయితే పిల్ల బాగుపడవచ్చును.
వేలకొలదిపిల్లలను మృత్యువాతనుంచి రక్షించటానికి జబ్బువారి లివర్‌క్యూర్ 35 సంవత్సరాలుగా ప్రఖ్యాతిగలదినది. పసిపిల్లల లివరు & స్పీను వ్యాధులకు ఇదేదివ్యౌషధమని చెప్పటం అతిశయోక్తికాదు.

డా॥ జె. కె. సి. వారి
లివర్ క్యూర్
వివరములకు:
జమ్ము మెంబరుమణయ్య & సన్స్,
మైలాపూరు — మద్రాసు.
బ్రాంచీలు — బొంబాయి — కలకత్తా — లక్నో — ఢిల్లీ — బరోడా — పెషావరు — విజయవాడ
J 55

మద్రాసు వనస్పతి లిమిటెడ్
ప్రకటన

డైరెక్టర్లు సంతోషపూర్వకముగా తెలియపరచునదేమనగా: ఈ నెల 26-వ తేదీ సోమవారము ఉదయము 11 గంటలకు తెరవబడిన, ప్రత్యేక సర్వసభ్యుల తిర్గిసరీ షేర్లయొక్క చందాలు బాలిక్రా కాలపరిమితి ముగిసినందున తిరగదోడుట కొరకు సవరింపబడిన నిబంధనలకు సభ్యులు సంతృప్తిపడగలిగిన విషయము. ఈ తరుణాన్ని జారవిడువక చేనేత పారిశ్రామికులందరూ కాంగ్రెసు సభ్యులుగా చేరాలి అని నా ప్రార్థన

అలాటుమెంటు జాబులు 1945-వ సంవత్సరము డిసెంబరు 24-వ తారీఖు నుండి పోస్టులో పంపబడవచ్చును.

కే. వి. సుబ్బారావు అండ్ కంపెనీ,
మేనేజింగు యేజంట్లు.

ఆమెకు ప్రియమైన పానీయం

ప్లాంటర్స్ టీ


పంకజ అనే ఆమె భర్తకు అనురాగమైన భార్య, ముద్దు బిడ్డలు గల తల్లి నాటి వారిలో మర్యాద గలది. చక్కగా రుచికలిగి చౌకగా లభించు నట్టిదీ, ఆమెకు ప్రియతమమైనట్టిది, అయిన టీ యేదో మీకు తెలుసునా? అది
క్లాంగో టీ, లేదా ఫేమిలీ మిక్స్చర్. ఇవి రెండూ కూడా ప్లాంటర్స్‌వారి టీ బ్లెండ్‌లు.
ది ప్లాంటర్స్ కంపెనీ లిమిటెడ్
కూనూరు, నీలగిరి, ద. ఇండియా PK-18-TG


పరియైన పరిమాణం
ఇది ధాన్యాదులను రవివేసే శత్రువు. ఇది తిండి లేకుండా సంవత్సరానికి పైగా బ్రతకగలదు. కాని. ఇది ధాన్యంలో చేరగలిగిందా అంటే వారం ఒకటి కొన్నివేల మణుగుల ధాన్యాన్ని తిని వెయ్యగలదు.

విజయం పొందవలసిన ఇంకొక యుద్ధం-రద్దుతో పోరాటం

కుళ్ళిపోవడంవల్ల నేమి. ఎలకలవల్ల నేమి. పురుగు పట్టడంవల్ల నేమి ప్రతి సంవత్సరం 30,00,000 బస్తాలకు తక్కువకాకుండా ధాన్యం నశించిపోతున్నది. మనిషి దాకటికి రోజుకి ఒక పౌను ధాన్యం చొప్పున 16 రోజులవరకు భారత దేశంలోని యావన్మంది భారతీయులను—40 కోట్లు మందిని—పోషించడానికి చాలినంత ధాన్యం ఇది. ఆహార పదార్థాలలో స్వయంపోషకంగా లేని ఈ దేశంలో ఇది దాదాపైన రద్దు. ఇంత ధాన్యం వృథాగా పోకుండా చెయ్యవచ్చు, చేసితీరాలి కూడా. సూక్ష్మమైన ఈ క్రింది సూత్రాలను మనమంతా అనుసరిస్తే, ధాన్యాదులు చెడిపోకుండా నిల్వచెయ్యడం కష్టమైనపనికాదు:—

చెయ్యవలసినవి

నిల్వచెయ్యడానికి ముందు ధాన్యాదులను శుభ్రపరచి, ఎండబెట్టుము

శుభ్రంగావున్న గొడౌనులలో మాత్రమే ధాన్యాన్ని నిల్వచేయుము. మొదట నేలను, గోడలనుఅలికి, చెల్లవేయుము. ధాన్యాన్ని నిల్వచెయ్యడానికి ముందు బీటలన్నింటినీ కప్పివేయుము.
నీరు చొరడానికి సందులేని గొడౌనులలో మాత్రమే ధాన్యాన్ని నిల్వవుంచుము ఎన్నాలను సిమెంటురోసూ గాజుముక్కలతోనూ కప్పివేయుము. నీటిగొట్టాలను అల్లికతీగతో కప్పుము. తలుపులు సరిగా పడునట్లు చూడుము.
సాధ్యమైనప్పుడు ధాన్యాన్ని ఏకంగా నిల్వవుంచుము, సంచులలో వుంచినట్లయితే. సంచులు శుభ్రంగా, నేలకు అంటకుండా, గోడలకు తగలకుండా వుండునట్లు చూడుము.

చుట్టుపట్ల ధాన్యాన్ని తడిపివేయుము. ధాన్యానికి గాలి, వెలుతురు తగిలడానికి ఎండల రోజులలో కిటికీలు తెరిచివుంచుము.

చెయ్యకూడనివి

చెడు గొడౌనులలోగాని, సంచులలోగాని, పురుగుపట్టిన ధాన్యానికి సమీపంలోగాని మంచి ధాన్యాన్ని వుంచరుము. తడిగా వున్నప్పుడు ధాన్యాన్ని నిల్వచేయకుము. గొడౌనులలో నీరుగాని, తుక్కుగాని, పాత సంచులుగాని, కుళ్ళుచాపలుగాని వుండరాదు. ఇవి గొడౌనుల సమీపంలో కూడా వుండరాదు గొడౌనుల సమీపంలో ధాన్యాన్ని బాగు చెయ్యకుము. ఎండలుగావున్న రోజులలో నాలుగు నెలలకంటె ఎక్కువగానూ, గాలి తేమగావున్న రోజులలో మూడు నెలలకంటె ఎక్కువగానూ ధాన్యాన్ని సంచులలోవుంచకుము.
ఆరు బయట రైల్వే ప్లాట్‌ఫారములపై ధాన్యం వుంచరుము.

ఆహారమును జాగ్రత్తచేయుము
— భారత దేశానికి సేవచేయుము.

ఫుడ్ డిపార్టుమెంటు, ఇండియా గవర్నమెంటు. న్యూ ఢిల్లీ, వారి ప్రకటన.
AAA460 TG

ముందుకు నడచుట!
ట్రేడర్సు యిన్‌వెస్టుమెంటు ట్రస్టు
మంచి వడ్డీతో 1945-వ సం॥ ఏప్రిల్‌లో 60% న్ను 1945-వ సం॥ ఆగస్టులో 40% న్ను డివిడెండు చెల్లింపబడినది రాబోవు డివిడెండు 1946-వ సం॥ ఫిబ్రవరిలో డిక్లేరుచేయబడును
వివరములకుగాను మేనేజింగు యేజంట్లకు వ్రాయుడు:
Messrs. SARUPCHAND & CO., LTD.,
Post Box No. 1255. Fort, BOMBAY.

కుటుంబములకు . ఇంటివైద్యమునకు
సంపూర్ణమైన డిస్పెన్సరీ
(8 మందుల పెట్టె) రు 2 8-0. ఏడాదివరకు సరిపోగలదు.
గ్రామవైద్యమునకు గవర్నమెంటులచే ఉపయోగింపబడుచున్నది.
హెచ్చాఫీసు:—జె. & జె. డిపెన్స్, రెసిడెన్సీ రోడ్, హైదరాబాద్, డక్కన్.
మద్రాసు ఏజెన్సీ డిపో: 153, నైనియప్పనాయక్ వీధి, పి.టి., మద్రాసు.
ఇండియాలో అన్ని ముఖ్య కేంద్రాలలోను సెల్లింగ్ ఏజెంట్లు వున్నారు.

ఫ్రాక్టోజిన్
పిల్లలకు, తల్లులకు
పాలఆహారముకొరకు
NL-7

Printed, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrikal ress, No. 7, Thambu Chetty Street, G. T. Madras